నీలగిరి వార్త
మన కోసం మన వార్త

# సిఎం అమెరికా పర్యటన రద్దు..!



లండన్‌లో పర్యట ముగించుకుని రానున్న రేవంత్

హైదరాబాద్,ఆగస్ట్20నీలగిరి వార్త

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దయ్యింది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది.

...మిగతా 2 లో...

## రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

- అందుకే సిఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ
- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ

న్యూఢిల్లీ,ఆగస్ట్21నీలగిరి వార్త

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. శుక్రవారం న్యూఢిల్లీలో ఆ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే సీఎంలు, ఇతర ప్రముఖుల పర్యటనలను.. రాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కార్యక్రమం పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా ఉండాలని ఈ సందర్భంగా జైస్వాల్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటన అంశంలో అలా లేదన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి యూఎస్ పర్యటనకు క్లియరెన్స్ నిరాకరించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. 10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కోసం న్యూఢిల్లీ వెళ్లిన ఆయన బుధవారం అర్ధరాత్రి తర్వాత అక్కడి నుంచి బయలుదేరి విదేశాలకు వెళ్లారు.

...మిగతా 2 లో...

## కొండా సురేఖపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర వ్యతిరేకత...

- కాకరేపుతున్న సురేఖ కూతురు సుష్మిత వ్యాఖ్యలు
- సిఎం సహా నేతలంతా చర్యలకు పట్టు

హైదరాబాద్,ఆగస్ట్21నీలగిరి వార్త



మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మిత చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొ న్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె సుస్మిత చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయా ంశంగా మారాయి. క్రమశిక్షణా రాహి త్యంగా భావించి నోటీ సులివ్వడంతో పరిమితం కాకుండా చర్య లకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు సురేఖ పార్టీ నుంచి వెళ్లిపోవడం మంచిదని పలువురు ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోక ముందే తప్పుకో వాలన్నారు, ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీ యాంశంగా మారాయి. బుధవారం దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమా వేశంలో పాల్గొన్న సీఎం గురువారం లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు.

...మిగతా 2 లో...

## కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి..

## కాంగ్రెస్ ఎమ్మెల్యేల డిమాండ్..!



- కొండా సురేఖపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆగ్రహం
- 15 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీల భేటీ
- సుస్మిత వ్యాఖ్యలపై సమావేశంలో తీవ్ర చర్చ
- వ్యాఖ్యలను సురేఖ ఖండించకపోవడంపై అభ్యంతరం

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ వ్యవహారం రోజురోజుకూ ముదురుతోంది. ఈ అంశంపై ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలకు చెందిన 15 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు సీఎల్పీ వేదికగా సమావేశమై చర్చించారు. అనంతరం కొండా సురేఖను రాష్ట్ర మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేసినట్లు సమాచారం.సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను టార్గెట్ చేస్తూ కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై సమావేశంలో తీవ్ర చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఆమె వ్యాఖ్యలపై పార్టీ అధిష్ఠానం ఇప్పటికే ఆగ్రహంతో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేలు కూడా సురేఖకు వ్యతిరేకంగా గళం విప్పారు.సమావేశం అనంతరం ఎమ్మెల్యేలు మీడియా సమావేశంలో మాట్లాడారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలను కొండా సురేఖ ఇప్పటివరకు ఖండించకపోవడాన్ని ఎమ్మెల్యేలు తీవ్రంగా తప్పుబట్టారు. మంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలపై బాధ్యత వహించాల్సిందేనని అభిప్రాయపడ్డారు.

...మిగతా 2 లో...

## దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ...



కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా సమీక్ష

- జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై నడ్డా సమీక్ష
- నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలను సమీక్షించిన నడ్డా
- వ్యాధి లక్షణాలున్నవారిని ముందస్తుగా గుర్తించడం కీలకమన్న కేంద్ర మంత్రి

దేశంలో స్వైన్ ఫ్లూ (H1N1) కేసులు నమోదవుతున్న నేపథ్యంలో, జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

...మిగతా 2 లో...

## జీవో 97ను రద్దు చేయాలి.

ఆర్డీవో కార్యాలయం ఎదుట డిప్లమా విద్యార్థుల ధర్నా.

విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టొద్దు.

బీఆర్ఎస్ నాయకుడు

బెజవాడ శ్రవణ్.



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 21

మునగాల:ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని, శక్తి పథకాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కోదాడలో వందలాది మంది డిప్లమా విద్యార్థులు ఆర్డీవో కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు బెజవాడ శ్రవణ్ విద్యార్థులకు మద్దతుగా పాల్గొని, అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.?ఈ సందర్భంగా బెజవాడ శ్రవణ్ మాట్లాడుతూ.. స్కిల్ యూనివర్సిటీ పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటోందని విమర్శించారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎస్‌బిటెట్ (స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్)ను నిర్వీర్యం చేస్తూ, మూడేళ్ల డిప్లమా కోర్సుకు అదనంగా రెండేళ్ల బ్రిడ్జ్ కోర్సు జోడించడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. గతంలో మాదిరిగానే డిప్లమా పూర్తయిన వెంటనే లేటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్ ద్వితీయ సంవత్సరంలో చేరే వెసులుబాటును కొనసాగించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి గద్దెనెక్కించిన విద్యార్థులే తిరిగి గద్దె దించగలరని హెచ్చరించారు.బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నాయకత్వంలో విద్యార్థుల హక్కుల కోసం పోరాటాలుకొనసాగిస్తామన్నారుఈ కార్యక్రమంలో ఎమ్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నవీన్, వివిధ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలి

- నిరసనకు దిగిన రాహుల గాంధీ

న్యూఢిల్లీ,ఆగస్ట్20నీలగిరి వార్త



: పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిరసనకు దిగారు. ఢిల్లీలోని పార్లమెంటు స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు తెరతీశారు. సంసద్ యాత్ర సందర్భంగా పెల్లెట్ గన్ ప్రయోగంతో తనకు గాయాలయ్యాయని సాహిల్ లోచాబ్ అనే యువకుడు ఆరోపించాడు. ఈ విషయమై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాను ఎన్ని సార్లు కోరినా పోలీసులు లక్ష్యపెట్టడం లేదని ఆరోపించాడు.

...మిగతా 2 లో...

# వి డి ఎన్ ఏ సి కన్వెన్షన్ హాల్ ను ప్రారంభించిన గుత్త సుఖేందర్ రెడ్డి , నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని వర్గాల ప్రజలకు కన్వెన్షన్ హాల్ ను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. కొండమల్లేపల్లి మండలం, చిన్నఅడిశర్లపల్లి స్టేజీ వద్ద దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ నూతనంగా ఏర్పాటు చేసిన వీడియన్ ఏసి కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత తో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వడ్త్య దేవేందర్ నాయక్ కి ఎమ్మెల్యే బాలు నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలతో కన్వెన్షన్ హాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ నూతన వేదిక ప్రజలకు వివాహాలు, శుభకార్యాలు, ఇతర సామాజిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగకరంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, దేవరకొండ మునిసిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, దేవరకొండ నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు, మండలాల ముఖ్య నాయకులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## చిత్రం ఉదయ్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా బిజెపి నాయకులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన చిత్రం ఉదయ్ ఇటీవల బిజెపిఎస్సీ మోర్చా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైనా సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ బిజెపి జిల్లా కార్యదర్శి పోతే పాక లింగస్వామి, ఉపాధ్యక్షుడు బాకీ నరసింహ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయ్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చిన్న వయసులోనే మంచి అవకాశాలను దక్కించుకున్నారని తెలిపారు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా చిత్రం ఉదయ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించారని జిల్లా నాయకుల యొక్క నమ్మకాన్ని నిలబెడతానని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.



# పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ నీలగిరి వార్త**

అసెంబ్లీ ప్రాంగణంలోని సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపై అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు ఎంతో కష్టపడి, కేసులు ఎదుర్కొని, ఆస్తులు కోల్పోయి, ప్రాణాలను సైతం త్యాగం చేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని అన్నారు. ప్రభుత్వంలో పదవులు అనుభవిస్తూ పార్టీని, పార్టీ నాయకత్వాన్ని అగౌరవపరిచే విధంగా వ్యవహరిస్తున్న వారిని ప్రజాప్రతినిధులుగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాజకీయంగా బలహీనపరిచేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలతో సాధ్యం కాక, కాంగ్రెస్ పార్టీలోనే కొందరిని ఉపయోగించుకుని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పార్టీపై, పార్టీ నాయకత్వంపై వ్యతిరేక వ్యాఖ్యలు, కార్యక్రమాలు చేస్తున్న వారు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కష్టపడుతున్న ప్రతి కార్యకర్త, నాయకుడి ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత పార్టీ నాయకత్వంపై ఉందని ఎమ్మెల్యే బాలు నాయక్ స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నా తాము స్వాగతిస్తామని పేర్కొన్నారు.




## సర్ రెండవ విడతపై ప్రత్యేక శిక్షణ శిబిరం

**విజయవంతం చేయాలని కోరిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్**

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ సర్ రెండో విడత ప్రక్రియ పై నిర్వహించే శిక్షణా శిబిరం ఈనెల 22 శనివారం స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు జరగనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్ తెలిపారు. ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ప్రతి ఓటరు తమ తమ గ్రామాలలో ఉన్నట్లయితే సరిచూసుకొని బిఎల్ఓ ల ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# పిల్లల భవిష్యత్తుకు నైతిక విలువల విద్యావ్యవస్థ మార్గదర్శకం !

**మద్దిమడుగు రామస్వామి రిటైర్డ్ అధ్యాపకుడు న్యాయవాది**

**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యార్థుల మనసులు పుట్టుకతో తెల్ల కాగితం లాంటివని తల్లిదండ్రులు గురువులు వారిపై ఎలాంటి అక్షరాలు రాస్తే అవే వారి వ్యక్తిత్వం పై ముద్రపడతాయని దేవరకొండ పట్టణానికి చెందిన విద్యావేత్త, రిటైర్డ్ అధ్యాపకుడు, న్యాయవాది మద్దిమడుగు రామస్వామి అభిప్రాయపడుతున్నారు. ఇటీవల కొండ మల్లేపల్లి లోని నాగార్జున కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ రూపా రెడ్డి ని అదే పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులు అత్యంత కిరాతకంగా కత్తితో పొడిచి చంపిన దుర్ఘటన ఉపాధ్యాయులు విద్యార్థికి మధ్య వ్యత్యాసాలను రాబోవు తరాలకు ఎలా తెలియజేయాలని ఉద్దేశంతో ఆయన మాటల్లోనే సమాజంలో పెరుగుతున్న ప్రతికూల ప్రభావాల నుంచి విద్యార్థులను కాపాడేందుకు ప్రభుత్వాలు కూడా తగిన కార్యక్రమాలను చేపట్టాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ఏది మంచి ఏది చెడు అనే విషయాలను సులభంగా అర్థమయ్యేలా విలువలతో కూడిన విద్యా కార్యక్రమాలను రూపొందించాలని సూచించారు మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి వ్యసనాలకు విద్యార్థులు ఆకర్షితులు కాకుండా చిన్న వయసు నుంచే అవగాహన కల్పించాలని వాటి దుష్ప్రభావాలను వివరించే ప్రత్యేక కార్యక్రమాలను పాఠశాల స్థాయిలో నిర్వహించాలని పేర్కొన్నారు అదేవిధంగా డిజిటల్ మాధ్యమాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలు అనుచిత అశ్లీల కంటెంట్లకు ప్రభావితం కాకుండా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారికి సరైన మార్గదర్శనం చేయాలని ఆయన సూచించారు. డిజిటల్ మాధ్యమాలను బాధ్యతాయుతంగా ఉపయోగించే విధానం పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టాలని కోరారు పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని అదే సమయంలో విద్యా వ్యవస్థ కూడా సమన్వయంతో పని చేయాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులతో నైతిక విలువలు క్రమశిక్షణ సామాజిక బాధ్యత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించినప్పుడే సమాజానికి సురక్షితమైన బాధ్యతాయుతమైన సన్మార్గంలో నడిచే ఉత్తమ పౌరులు లభిస్తారని పేర్కొన్నారు.



## ఇట్టికాల వెంకయ్య,కుటుంబ సభ్యులను పరామర్శించిన

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 21**

మునగాల:మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇట్టికాల జ్ఞానసుందర్ తండ్రి ఇట్టికాలవెంకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, వారి నివాసానికి వెళ్లి ఇట్టికాల వెంకయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తొగరు రమేష్,మునగాల పీఏసీఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ,మాజీ జెడ్పీటీసీ సభ్యులు కోలా ఉపేందర్, ఎల్.పి.రామయ్య, వేట శివాజీ, కోల ఆంజనేయులు, పొన్నాల అంజి, షేక్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.



## నిధులు మంజూరైన నిర్మాణానికి నోచుకోని కలకోవ నుండి నడిగూడెం రోడ్డు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 21**

మునగాల:మండలపరిధిలో ని కలకోవ గ్రామం నుంచి నడిగూడెం మండల కేంద్రం వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేరకు రోడ్డును బిటి రహదారిగా మార్చేందుకు మూడేళ్ల క్రితం నిధులు మంజూరైనప్పటికీ,నేటివరకు నిర్మాణానికి నోచుకోలేదు, ఈ రోడ్డు నిర్మాణానికి మెయింటెనెన్స్ ఆఫ్ రూరల్ రోడ్స్ పథకం, (ఎం ఆర్ ఆర్) లో భాగంగా, రూ1,85 కోట్లు మంజూరయ్యాయి, ఈ మేరకు టెండర్ కాంట్రాక్ట్ అగ్రిమెంట్ కూడా పూర్తయింది, కాగా ఈ పథకంలో సరిపడా నిధులు లేనందున, తాను నిర్మాణం పనులు ప్రారంభించలేని కాంట్రాక్టర్ చేతులెత్తేశాడు, దీంతో రోడ్డు నిర్మాణం పనులు నేటికీ పనులు ప్రారంభం కాలేదు, కాగా ఈ మట్టి రోడ్డు అధ్వానంగా మారడంతో కలకోవ గ్రామ ప్రజలు రాకపోకలకు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు, తిరిగి నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.



## 16వ వార్డులో పరుగులు పెడుతున్న అభివృద్ధి పనులు.

**40 ఏళ్ల నాటి 11 కేవీ విద్యుత్ లైన్ సమస్యకు పరిష్కారం**

**ఎన్నికల హామీ నెరవేర్చిన కౌన్సిలర్ ఖాజా ఏజాసుద్దీన్.**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 21**

మునగాల:?కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మరియు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల సహకారంతో 16వ వార్డు కౌన్సిలర్ ఖాజా ఏజాసుద్దీన్ మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు.

?గత 40 సంవత్సరాలుగా వార్డులోని నివాస గృహాల మీదుగా అత్యంత ప్రమాదకరంగా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ వైర్లను, స్తంభాలను తొలగించి ప్రజలకు ప్రాణభయం లేకుండా చేశారు. దీనితో పాటు డ్రైనేజీ, కరెంట్ స్తంభాలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పనులు పూర్తి చేసినందుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు, ప్రజాప్రతినిధులకు కౌన్సిలర్ కృతజ్ఞతలు తెలిపారు.



## మదీనా మసీద్ నూతన కమిటీ ఎన్నిక. అధ్యక్షుడిగా షేక్ రఫీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 21**

మునగాల:మండల పరిధిలోని బరాకఖాతీగూడెం గ్రామంలో శుక్రవారం ముస్లిం మైనార్టీలకు సంబంధించిన మదీనా మసీద్ కమిటీని గ్రామ ముస్లిం పెద్దలు సమక్షంలో ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారునిగా షేక్ లాల్ మొహమ్మద్ ,కమిటీ అధ్యక్షునిగా షేక్ రఫీ ,ఉపాధ్యక్షుడిగా జానీ పాషా లను ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు షేక్ రఫీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు గ్రామ ముస్లిం సహోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మసీదు అభివృద్ధికి అందరి సహాయ సహకారాలతో తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మైనార్టీ నాయకులు నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ముస్లిం సహోదరులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దొప్పలపూడి వినోద్ కోమలిక దంపతుల నూతన గృహప్రవేశం

**హాజరైన డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతులు..**

**మియాపూర్ నీలగిరి వార్త ..**

శుక్ర వారంరోజు దొప్పలపూడి వినోద్ చౌదరి నూతన గృహ ప్రవేశం సందర్భంగా వినోద్ చౌదరి ఆహ్వానం మేరకు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ దోనేపూడి రమాదేవి దంపతులు హాజరై పూజాకార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నూతన గృహ ప్రవేశం చేసిన దొప్పలపూడి వినోద్ చౌదరి కోమలిక దంపతుల కి నూతన వస్త్ర , తాంబూలాలు అందించి,ఆశీర్వదించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వంకినేని రవి, బాషా, సురేంద్ర, గోపి, అభి, శేఖర్ నాయుడు, ఏం ఆర్ కే చౌదరి, బాలు, పవన్, పెదబాబు, తులసి, యశ్వంత్. కమలాకర్ రెడ్డి, తదితరులు పాల్గొని. శుభాకాంక్షలు తెలిపి వారు అందించిన తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది.



# మాజీ జెడ్పిటిసి కాలే. శ్రీకాంత్ జన్మదిన వేడుకను ఘనంగా జరుపుకున్న

**నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావు గారి వెంకట్ రెడ్డి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తనయుడు లికాలే శ్రీకాంత్ అన్న పుట్టినరోజు వేడుకలను మండల అధ్యక్షుడి. ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ఆయనను గజ మాలతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తండ్రి బాటలో ప్రజలకు మరింత సేవ చేయాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో. ఏఎంసీ చైర్మన్. గీత సింగ్ రాథోడ్. సీనియర్ నాయకులు ప్రభాకర్, ప్రకాష్, భోజిరెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ రేణిగుంట్ల గణేశ్ గుప్తా గారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు!

**షాద్ నగర్ నీలగిరి వార్త ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి, 'శంషాబాద్ టైగర్' బిరుదాంకితులు, ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ప్రముఖ నాయకులు శ్రీ రేణిగుంట్ల గణేశ్ గుప్తా గారి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఆయనను స్వయంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.?ప్రముఖుల ఆశీస్సులు మరియు శుభాకాంక్షలు?సమాజ సేవలో నిత్యం ముందుండే గణేశ్ గుప్తా గారు పరిపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ వేదికగా వక్తలు ఆకాంక్షించారు. ఆయనకు ప్రజల ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.?పాల్గొన్న ప్రముఖులు?ఈ జన్మదిన వేడుకల్లో మరియు అభినందన కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన

గందీ సురేష్ (రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు)?నీల రవీందర్ (ప్రముఖ సామాజిక కార్యకర్త)?హన్మరి మురళీధర్ (ఫరక్‌నగర్ మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు)?మలిపేద్ది శ్రీనివాస్ (రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్)?గజవాడ యశ్వంత్?గడ్డం ఆంజనేయులుతదితరులు పాల్గొని శ్రీ రేణిగుంట్ల గణేశ్ గుప్తా గారికి శుభాకాంక్షలు తెలిపారు.



# ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రూపంతో మాన్షన్ హౌస్ ఫ్లాండీని పునఃప్రారంభించిన తిలక్‌నగర్ ఇండస్ట్రీస్

**ఆసియాలో తొలి ఫ్లేవర్డ్ బ్రాండీగా గుర్తింపు..**

**విశాఖపట్నం నీలగిరి వార్త ..**

భారతదేశంలోని ప్రముఖ ఆల్కహాలిక్ బెవరేజ్ కంపెనీలలో ఒకటైన తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (టి ఐ), ఆసియాలో తొలి ఫ్లేవర్డ్ బ్రాండీగా గుర్తింపు పొందిన మాన్షన్ హౌస్ ఫ్లాండీ ఆరెంజ్‌ను ఆంధ్రప్రదేశ్‌లో పునఃప్రారంభిస్తున్నట్లు నేడు ప్రకటించింది. ఈ ఏడాది మేలో తెలంగాణలో విజయవంతంగా పున ఃప్రారంభిం చిన అనంతరం, ఆంధ్రప్రదేశ్‌లోకి విస్తరించడం ద్వారా ఫ్లాండీని ప్రత్యేకమైన గుర్తింపుతో కూడిన సమకాలీన, ఫ్లేవర్-ఫార్వర్డ్ బ్రాండ్‌గా స్థాపించాలనే టి ఐ వ్యూహానికి ఇది మరో కీలక అడుగుగా నిలుస్తోంది.ఐకానిక్ మాన్షన్ హౌస్ ఫ్రాంచైజ్‌కు వినూత్న విస్తరణగా రూపొందిన ఫ్లాండీ, బ్రాండీ రిచ్‌నెస్‌ను ఉత్సాహభరితమైన ఫ్రూట్ ఫ్లేవర్స్‌తో కలిపి కొత్త అనుభూతిని అందిస్తుంది. ఈ పునఃప్రారంభంతో ఫ్లాండీ తన తదుపరి దశలోకి అడుగుపెడుతోంది. కేవలం ఒక ప్రొడక్ట్ ఎక్స్‌టెన్షన్‌గా కాకుండా, యువతకు ఆకర్షణీయమైన, స్పాంటేనియస్, సమకాలీన వ్యక్తిత్వంతో కూడిన స్వతంత్ర బ్రాండ్‌గా తనను తాను ఆవిష్కరిస్తోంది.తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అహ్మద్ రహీంతోలా మాట్లాడుతూ ఈరోజు వినియోగదారులు తమకు పరిచయమైన కేటగిరీల్లో కూడా కొత్తదనాన్ని అందించే బ్రాండ్లను కోరుకుంటున్నారు. ఫ్లాండీ ద్వారా బ్రాండీకి ఉన్న రిచ్‌నెస్‌ను కోల్పోకుండా, దానిని మరింత సమకాలీనంగా, అందరికీ చేరువగా, అనుభవాధారితంగా మార్చాలన్నది మా లక్ష్యం. ఈ కొత్త ఐడెంటిటీ ఫ్లాండీ పరిణామాన్ని ప్రతిబింబిస్తూ, కొత్త తరం వినియోగదారులతో అనుసంధానం అయ్యే ప్రత్యేకమైన స్వరాన్ని అందిస్తుంది. అదే సమయంలో ఫ్లాండీకి స్వతంత్ర బ్రాండ్ ఈక్విటీని బలోపేతం చేస్తుంది. తెలంగాణలో లభించిన ప్రోత్సాహకరమైన స్పందన తర్వాత, ఫ్లాండీ కొత్త అధ్యాయాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడం మాకు ఎంతో ఆనందంగా ఉంది.కొత్త ఐడెంటిటీ ద్వారా ఫ్లాండీకి మరింత ప్రత్యేకమైన విజువల్ వాయిస్‌ను అందించారు. గతంలో మాన్షన్ హౌస్ బ్రాండీతో ఉన్న అనుబంధాన్ని దాటి, కొత్త అవతార్‌లో సొగసైన ఆధునిక బాటిల్, వైబ్రెంట్ విజువల్ లాంగ్వేజ్ మరియు సమకాలీన టైపోగ్రఫీని ప్రవేశపెట్టారు. ఇందులో ఫ్లాండీ ప్రధాన బ్రాండ్‌గా ముందంజలో ఉండగా, మాన్షన్ హౌస్ బ్రాండ్ యాంకర్‌గా కొనసాగుతుంది.

ఈ రీలాంచ్‌కు మీట్ పెండ్లి, ద ఫ్లేవర్ ఆఫ్ నౌ" అనే ప్రతిపాదన ప్రధాన ఆధారంగా నిలుస్తోంది. ఇది గతంలోని ఎమోషన్-ఫస్ట్ నేరేటివ్ నుంచి మరింత ప్రొడక్ట్-లెడ్ ప్రొపోజిషన్ వైపు మార్పును సూచిస్తుంది. కొత్త కమ్యూనికేషన్‌లో ఫ్లాండీ, దాని ఫ్లేవర్డ్ బ్రాండీ ప్రత్యేకతలకు ప్రధాన ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, "వేల్ కం ద నౌ" అనే విస్తృత బ్రాండ్ ఫిలాసఫీని కూడా కొనసాగిస్తున్నారు. ఇది వినియోగదారులను స్పాంటేనియిటీ, కొత్త అనుభవాలు, ప్రస్తుత క్షణాన్ని ఆస్వాదించేందుకు ప్రోత్సహిస్తుంది. ఫ్లేవర్-ఫార్వర్డ్ స్పిరిట్స్, కాక్‌టెయిల్స్ , కొత్త డ్రింకింగ్ ఎక్స్‌పీరియెన్స్‌లకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని ఫ్లాండీని అభివృద్ధి చేశారు. అదే సమయంలో ఫ్లేవర్డ్ బ్రాండీకి ప్రత్యేకమైన మార్కెట్ స్పేస్‌ను సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త ఫ్లాండీ ఆరెంజ్ బ్రాండీ అనుభవానికి జెస్టీ ఆరెంజ్ ఫ్లేవర్‌ను జోడిస్తూ, ఈ కేటగిరీకి మరింత వైబ్రెంట్,సమకాలీన




రూపాన్ని అందిస్తుంది.ఫ్లాండీ 750ఎం ఎల్, 375 ఎం ఎల్ మరియు 180 ఎం ఎల్ ప్యాక్ సైజుల్లో అందుబాటులో ఉంది. ఫ్లాండీ పోర్ట్‌ఫోలియోలో ఆరెంజ్ మరియు లెమన్ (వైట్ బ్రాండీ) ఉన్నాయి. ప్రస్తుతం ఈ బ్రాండ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ , పుదుచ్చేరి ప్రాంతాల్లో అందుబాటులో ఉంది.వినియోగదారుల అభిరుచులు రుచి, అనుభవం మరియు వ్యక్తిత్వం వైపు మారుతున్న నేపథ్యంలో, తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ ప్రీమియమైజేషన్, ఇన్నోవేషన్ , డిఫరెన్షియేటెడ్ బ్రాండ్ బిల్డింగ్‌పై తన దృష్టిని కొనసాగిస్తోంది. ఫ్లాండీ ద్వారా బ్రాండీని మరింత వైబ్రెంట్, సమకాలీనంగా మార్చడంతో పాటు, ఫ్లేవర్డ్ బ్రాండీకి ప్రత్యేకమైన గుర్తింపును నిర్మించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.కొత్త ఐడెంటిటీ , ప్రొడక్ట్-లెడ్ ప్రొపోజిషన్‌తో ఫ్లాండీ ఇప్పుడు హీరో బ్రాండ్‌గా నిలుస్తోంది. మాన్షన్ హౌస్‌కు చెందిన ఫ్లేవర్డ్ ఎక్స్‌టెన్షన్‌గా మాత్రమే కనిపించే స్థాయి నుంచి బయటకు వచ్చి తనకంటూ ప్రత్యేకమైన ఐడెంటిటీ, బ్రాండ్ ఈక్విటీని నిర్మించుకునే దిశగా ముందుకు సాగుతోంది.తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ గురించితిలక్‌నగర్ ఇండస్ట్రీస్ భారతదేశంలోని ప్రముఖ ఆల్కహాలిక్ బెవరేజ్ కంపెనీలలో ఒకటి. 90 సంవత్సరాలకు పైగా ఘనమైన వారసత్వాన్ని కలిగి ఉన్న ఈ సంస్థను 1933లో శ్రీ మహాదేవ్ ఎల్. దహానుకర్ మహారాష్ట్ర షుగర్ మిల్స్‌గా స్థాపించారు. అనంతరం టి ఐ భారతదేశంలోని ఇండియా మేడ్ ఫారిన్ లిక్కర్ పరిశ్రమలో ప్రముఖ సంస్థగా ఎదిగింది. అమిత్ దహానుకర్ నాయకత్వంలో, మాన్షన్ హౌస్ బ్రాండీ, ఇంపీరియల్ బ్లూ విస్కీ , కొరియర్ నెపోలియన్ బ్రాండీ వంటి 'మిలియనీర్' బ్రాండ్లతో టి ఐ వివిధ కేటగిరీల్లో తన నాయకత్వ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది.రమ్, జిన్ కేటగిరీల్లో కూడా మదీరా రమ్ మరియు బ్లూ లగూన్ జిన్ ద్వారా కంపెనీకి బలమైన ఉనికి ఉంది. ప్రీమియమైజేషన్‌పై ప్రత్యేక దృష్టితో, కంపెనీ లగ్జరీ వర్టికల్ అయిన హౌస్ ఆఫ్ టి ఐలో మొదటి లగ్జరీ బ్రాండీ మోనార్క్ లెగసీ ఎడిషన్, అలాగే ఇండో-స్కాటిష్ ప్రీమియం విస్కీ సెవెన్ ఐలాండ్స్ ప్యూర్ మాల్ట్ విస్కీ ఉన్నాయి.

# మానవతా దృక్పథంతో ఆస్పత్రులు పని చేయాలి





**ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

**ఎల్బీనగర్‌లో అత్యాధునిక వసతులతో 'ఎస్ 1' ఆస్పత్రి ఘన ప్రారంభం**

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఆగష్టు 21):**

మానవతా దృక్పథంతో ఆస్పత్రులు పని చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని చింతలకుంట, జహంగీర్ నగర్ భారత్ గ్యాస్ గోడౌన్ లేన్‌లో అత్యాధునిక వసతులతో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎస్ 1 హాస్పిటల్' (బోన్, స్కిన్, జనరల్) ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా ఆస్పత్రులు పనిచేయాలని ఆకాంక్షించారు. ఎల్బీనగర్ ప్రాంత ప్రజలకు ఎముకలు, చర్మవ్యాధులు మరియు సాధారణ వైద్య విభాగాల్లో అనుభవజ్ఞులైన వైద్యులతో కూడిన కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు 'ఎస్ 1 హాస్పిటల్' ద్వారా అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమన్నారు. ఆస్పత్రి ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక ప్రజల కోసం నెల రోజుల పాటు ఉచితంగా ఓపీ సేవలు కల్పించడం యాజమాన్యం యొక్క సేవా దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు.అనంతరం ఆస్పత్రి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ 50 పడకల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన తమ ఆస్పత్రిలో బోన్, స్కిన్, జనరల్ మెడిసిన్ విభాగాలతో పాటు అన్ని రకాల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రారంభోత్సవ శుభ సందర్భంగా రోగులందరికీ ఒక నెల రోజుల పాటు ఉచిత ఓపీ సేవలతో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు, సేవలపై భారీ తగ్గింపును అందిస్తున్నట్లు వెల్లడించారు. రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు అధునాతన పరికరాలు, నిపుణులైన వైద్య బృందం ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సాయి శంకర్, డాక్టర్ విశ్వేశ్వర్, మాజీ కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు ఎండీ ఖైజర్ భాయ్, గానవానేని వాసు, ఎండీ అనస్ భాయ్, చందన బ్రదర్స్ ఎండీ డాక్టర్ జానా రామారావు, పలువురు వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# రాముని గుండాల కొండ వద్ద ఘనంగా శ్రీ వరలక్ష్మీ వ్రతం. కుంకుమ పూజలు

**నీలగిరి వార్త ప్రతినిధి :**

రాముని గుండాల కొండ కింద స్వయంభువుగా వెలసిన శ్రీ మహాగణపతి ఆలయం నందు శ్రావణ శుక్రవారం సందర్భంగా ఈరోజు సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజలు ఆలయ అర్చకులు రాజుఆచార్యులు వేద పండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని, రామగుండం పరిసర ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా భక్తులు వరలక్ష్మీ వ్రతం నిర్వహించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు పూజా ద్రవ్యాలు, శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి డాలర్ ప్రతిమలను ఉచితంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది.ఇతిహాస ప్రాముఖ్యత రాముని గుండాల జలపాతం సమీపంలోని ప్రకృతి రమణీయ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించడంతో భక్తుల్లో ప్రత్యేక ఆధ్యాత్మిక ఆనందం నెలకొంది.ఈ కార్యక్రమములో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ మేడి తిరుపతి, కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, గున్నాలా శ్రీనివాస్, లింగయ్య, గంగాధర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# కరీంనగర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గంగాధర సబ్ ఇన్స్ పెక్టర్ వంశీకృష్ణ ను అభినందించిన ప్రజా ప్రతినిధులు ప్రెస్ క్లబ్ సభ్యులు

**నీలగిరి వార్త ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గంగాధర పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్ పెక్టర్ వంశీకృష్ణను గంగాధర మండల ఉపసర్పంచ్ ల ఫోరం ఆద్వర్యంలో శుక్రవారం శాలువాతో సత్కరించారు.అనంతరం ఎస్ ఐ కి స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు. అందరితో శాంతియుతంగా ఉంటూ శాంతిభద్రతలను కాపాడుతూ మంచి సేవా గుణం ఉన్న ఎస్ ఐ అని కొనియాడారు. మరెన్నో పదవులు ప్రమోషన్ లు రావాలని కొరుకుంటు ఎస్ ఐ వంశీకృష్ణ కు గంగాధర మండల ప్రెస్ క్లబ్ అభినందనలు తెలియజేశారు.



## వంకినేని రవి కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపిన డి ఎస్ ఆర్ కె ప్రసాద్..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

మియాపూర్ డివిజన్ వాస్తవ్యులు వంకినేని రవి పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ వంకినేని రవి ని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మరియు స్థానిక నాయకులు భాష, సురేందర్, పరమేశ్వర రావు, శ్రీనివాస్, ప్రసాద్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ప్రసాద్, దోప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, వరుణ్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), మూర్తి,పవన్, అభిజిత్, రాము, యశ్వంత్, నాని పాల్గొని శ్రీను కి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేయడం జరిగినది ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కేక్ కట్ చేయించి సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం గౌరవం సద్భావనకు చిహ్నం గా నిలిచింది.స్ ఎస్ నుండి 11కేవీ నందమూరి నగర్ ఫీడర్ పరిధి: నందమూరి నగర్, హైదర్‌నగర్ గ్రామం, నిజాంపేట్ మెయిన్ రోడ్ సమ యం: 11:00 నుండి 12:00 గంటల వరకు 6) హెచ్ఎంటి హిల్స్ ఎస్ ఎస్ నుండి 11కేవీ సెవెన్ హిల్స్ ఫీడర్ పరిధి: సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్,నాగార్జున హోమ్స్, నిజాం పేట్ మెయిన్ రోడ్ ప్రాంతం సమ యం: 11:00 నుండి 12:00 గంటల వరకు 7) హెచ్ఎంటి హిల్స్ ఎస్ ఎస్ నుండి 11కేవి బృందావన్ కాలనీ ఫీడర్ పరిధి: బృందావన్ కాలనీ, జున్రుమ్ (జెన్ రూమ్) ఫేజ్-2 సమయం: 11:00 నుండి 12:00 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని హైదర్ నగర్ ఏ ఈ మాధురి తెలియజేశారు.




## వేణుగోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్ లను ఘనంగా సన్మానించిన బిజెపి సీనియర్ నాయకులునల్లూరి పట్టాభిరామ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మయూరి నగర్ డివిజన్ నూతన అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన. సంఘాన్ని కృష్ణ మాతృశ్రీ నగర్ డివిజన్ నూతన అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన వేణుగోపాల్ రెడ్డి ల నుమాదాపూర్ డివిజన్ నూతనంగాఎన్నుకోబడిన కే.ఆనంద్ కుమార్ ఇరువురికి హర్ధిక శుభాకాంక్షలు తెలుపుతూ శాలువలతో సత్కరించడం జరిగింది బిజెపి సీనియర్ నాయకులు నల్లూరి పట్టాభిరామ్ జిల్లా సీనియర్ నాయకులు పరునంది నాగులు మహిళ అధ్యక్షురాలు మాధవి రాణి బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ సీనియర్ నాయకులు రవీందర్ నాయక్ యువ నాయకులు అభి ,రాజా తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఎంపీ పురందేశ్వరి కి అభినందనలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి కి కొవ్వూరు మండల బీజేపీ నాయకులు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.జాతీయ ఉపాధ్యక్షురాలిగా ప్రకటించిన సందర్భంగా, రాజమహేంద్రవరం ఎంపీ నివాసం దగ్గర దగ్గుబాటి పురందేశ్వరిని కొవ్వూరు మండల పార్టీ అధ్యక్షురాలు దేగల సునీత, ఉపాధ్యక్షులు బాదరాల ఉమామహేశ్వరరావు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేగల రాంబాబు, ప్రధాన కార్యదర్శి మణికంఠ బెల్లంకొండ పార్టీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు హైదర్ నగర్ ఏఈ మాధురి..

కూకట్ పల్లి నీలగిరి వార్త..

**శనివారం రోజు నిర్వహణ పనుల నిమిత్తం ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్ కోత విధిస్తున్నట్లు**

**మాధురి ఒక ప్రకటనలు**

పేర్కొన్నారు. 1) మయూరి నగర్ ఎస్ ఎస్ నుండి 11కేవీ మయూరి నగర్ ఫీడర్ పరిధి: మయూరి నగర్, ఎస్ ఎస్ ఎస్బిఐ బ్యాంక్ రోడ్, ఆర్క్ టవర్స్ రోడ్, వృద్ధాశ్రమం రోడ్ సమయం: 15:00 నుండి 15:30 గంటల వరకు 2) మయూరి నగర్ ఎస్ఎస్ నుండి 11కేవీ రామ్ నరేష్ నగర్ ఫీడర్ పరిధి: మిత్ర హిల్స్, ప్రశాంత్ నగర్, ఏఎ స్ రాజు నగర్, వృద్ధాశ్రమం సమయం: 15:00 నుండి 15:30 గంటల వరకు 3)మయూ రి నగర్ ఎస్ ఎస్ నుండి 11ఏవి కేటీఆర్ ఫీడర్ పరిధి: కేటీఆర్ కాలనీ, జున్రుమ్ (జన్ రూమ్) ఫేజ్-1 ప్రాంతం సమయం: 10:30 నుండి 11:00 గంటల వరకు 4) మియాపూర్ చౌరస్తా రోడ్ ఎస్ ఎస్ నుండి 11 కె.వి శ్రీల గార్డెన్స్ ఫీడర్ పరిధి: శ్రీల గార్డెన్స్, నాడిగడ్డ తండా, హై టెన్షన్ లైన్ ప్రాంతం, సుభాష్ చంద్రబోస్ నగర్ సమయం: 11:30 నుండి 12:00 గంటల వరకు 5) హెచ్ఎంటి హిల్స్ ఎస్ ఎస్ నుండి 11కేవీ నందమూరి నగర్ ఫీడర్ పరిధి: నందమూరి నగర్, హైదర్‌నగర్ గ్రామం, నిజాంపేట్ మెయిన్ రోడ్ సమ యం: 11:00 నుండి 12:00 గంటల వరకు 6) హెచ్ఎంటి హిల్స్ ఎస్ ఎస్ నుండి 11కేవీ సెవెన్ హిల్స్ ఫీడర్ పరిధి: సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్,నాగార్జున హోమ్స్, నిజాం పేట్ మెయిన్ రోడ్ ప్రాంతం సమ యం: 11:00 నుండి 12:00 గంటల వరకు 7) హెచ్ఎంటి హిల్స్ ఎస్ ఎస్ నుండి 11కేవి బృందావన్ కాలనీ ఫీడర్ పరిధి: బృందావన్ కాలనీ, జున్రుమ్ (జెన్ రూమ్) ఫేజ్-2 సమయం: 11:00 నుండి 12:00 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందని హైదర్ నగర్ ఏ ఈ మాధురి తెలియజేశారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ముప్పిడికి వినతి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

:కొవ్వూరు మండలం కాపవరం గ్రామ ప్రజల తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కిలోమీటర్ మేర జిఏ పైప్‌లైన్ మంజూరు చేయాలని కోరుతూ కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జనసేన పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు, కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ నాయకులు పోలిశెట్టి శివ, టిడిపి నాయకులు చౌటుపల్లి సూర్యనారాయణ, బిజెపి నాయకులు బాబ్జి కూటమి నాయకులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో ఘనంగా వరలక్ష్మి వ్రతం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు పట్టణం మరియు మండలంలో రెండవ శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రావణ మాసపు ప్రత్యేక పర్వదినమైన వరలక్ష్మి వ్రతం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుపుకున్నారు. శ్రావణ శుక్రవారాల్లో లక్ష్మీదేవిని పూజించడం ద్వారా సకల సౌభాగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని ప్రగాఢంగా నమ్మే భక్తులు తెల్లవారుజాము నుంచే ఎంతో ఉత్సాహంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఇళ్లన్నింటినీ శుభ్రం చేసి, అందమైన రంగవల్లులతో తీర్చిదిద్ది, భక్తిభావంతో అమ్మవారి పీఠాలను ఏర్పాటు చేసుకున్నారు. అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన తొమ్మిది రకాల రుచికరమైన పిండి వంటలను భక్తితో తయారు చేసి నైవేద్యంగా సమర్పించారు. పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత మహిళలు ఆప్యాయంగా ఒకరినొకరు కలుసుకుని, పసుపు, కుంకుమ, తాంబూలం, పిండి వంటలతో "ఇస్తీ నమ్మా వాయినం... పుచ్చుకుంటినమ్మా వాయినం" అంటూ పరస్పరం వాయినాలు ఇచ్చుకుంటూ తెలుగు సంప్రదాయాన్ని ఘనంగా చాటుకున్నారు. కొవ్వూరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రధాన అమ్మవారి ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం ఇళ్లలో పూజలు ముగించుకున్న మహిళలు, సాయంత్రం వేళ భారీ సంఖ్యలో ఆలయాలకు తరలివెళ్లారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు జరిపించి, తమ కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు



## రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఉపసర్పంచ్ సూచిత-వరుణ్ గౌడ్

నీలగిరి వార్త ప్రతినిధి

మంథని మండలం సూరయ్యపల్లి మీదుగా కాకర్లపల్లి, రామకృష్ణాపూర్, సీతంపల్లి వరకు రూ. 29కోట్ల94లక్షల రూపా యలతో బిటి రోడ్డుకు నిధులు మంజూరు చేసి బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి సూరయ్యపల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిల్ల.శ్రీధర్ బాబు,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు లకు సూరయ్యపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఆరెల్లి సూచిత వరుణ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే మూడు మెటల్ రోడ్లు మంజూరు చేయాలని, రైతులకు రవాణా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కోరడం జరిగిందన్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ రోడ్లకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశామని వారు పేర్కొన్నారు.రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా సూరయ్యపల్లి గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## కార్మికుడు గుండేటి సత్తయ్య కు న్యాయం చేయాలి -ప్రజా సంఘాలు డిమాండ్

నీలగిరి వార్త ప్రతినిధి

మంథని పట్టణంలో పద్మశాలి సంఘం భవన నిర్మాణ పనులు జరుగుతున్న క్రమంలో రెండు రోజుల క్రితం గుండేటి సత్తయ్య అనే కార్మికుడు ప్రమాదానికి గురై రెండు కాళు ఫ్రాక్చర్లు కావడం జరిగింది. శుక్రవారం సిఐటియు,ప్రజాసంఘాల నాయకులు బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని సంఘటన స్థలాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పద్మశాలి సంఘ భవన నిర్మాణ పనుల్లో పనిచేసే క్రమంలో కార్మికుడు గుండేటి సత్తయ్య ప్రమాదానికి గురై రెండు కాళ్ళు ఫ్రాక్చర్ కావడం జరిగిందని ప్రమాదానికి గురైన కార్మికుడిని డాక్టర్ కు చూపించకుండానే కేవలం ఎక్స్రే తీపించి నాటు వైద్యం చేయించి నిర్లక్ష్యంగా ఇంటి వద్ద వదిలేశారని మండిపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే డాక్టర్ కు చూపించిన తర్వాత వైద్యం చేయించాల్సింది పోయి సొంత నిర్ణయంతో కేవలం ఎక్స్రే తీపించి నాటు వైద్యం చేయించడం వల్ల ప్రమాదం జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు కూడా కాళ్లు వాపు తగ్గకపోవడం జరిగిందన్నారు. ప్రమాదం జరిగి మూడు రోజులు గడిచినప్పటికీ కూడా మేస్త్రి, కాంట్రాక్టర్ కనీసం వారి కుటుంబాన్ని పరామర్శించిన దాఖలాలు లేవని విమర్శించారు. ఇప్పటికైనా కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారి కుటుంబం సభ్యులతో కలసి కార్మికులు అందర్నీ ఏకం చేసి వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావు రవి, జిల్లా నాయకులు ఉప్పు రమేష్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లిలో వరుస చోరీలు నిందితుడు అరెస్ట్

నీలగిరి వార్త ప్రతినిధి

నాగర్ కర్నూల్ తాళం వేసిన ఇళ్లల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు నాగర్ కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. శాయిన్ పల్లి గ్రామానికి చెందిన కసరి శివకుమార్ (23) మేస్త్రీ, కరెంట్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వచ్చిన డబ్బులతో స్నేహితులతో కలిసి మద్యం, దుబారా అలవాట్లకు బానిసయ్యాడు. ఈ క్రమంలో డబ్బు కోసం దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు.గ్రామంలో తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించేవాడు. పగటి పూట రెక్కీ నిర్వహించి, ఇనుప రాడ్, గడ్డపారతో తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టేవాడు. ఇంట్లో ఉన్న బంగారం, వెండి, నగదును దోచుకుని, సొమ్మును తన ఇంట్లో తల్లికి తెలియకుండా పెట్టెలో దాచేవాడు. వచ్చిన డబ్బులను జల్సాలకు వాడుకునేవాడు. ఇలా శాయిన్ పల్లిలో గ్రామంలో 5 ఇళ్లలో, మమ్మాయిపల్లిలో 2 ఇళ్లలో మొత్తం 7 చోరీలు చేశాడు. నిందితుడి నుంచి మొత్తం 25.1 తులాల బంగారం, 182 తులాల వెండి, ఒక మొబైల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులను ఛేదించడంలో చాకచక్యంగా పనిచేసిన ఎస్ఐ ఎస్.కె. శంషోద్దీన్, పీసీ భీముడు, హెసి రమేష్, హెసి శివ లను సీఐ అభినందించారు. ఇళ్లకు తాళం వేసి బయటకు వెళ్లేటప్పుడు పొరుగువారికి, బీట్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇంట్లో బంగారం, వెండి, నగదు ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలి అని సీఐ సూచించారు.

# ఉచిత ఆర్థోపెడిక్ ఆరోగ్య శిబిరం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆర్యవైశ్య సత్రము, రామన్నపేట, వరంగల్ అధ్యక్షులు శ్రీ గట్టు మహేష్ బాబు గంపా అమర్ నాథ్ , పడిశాల నాగరాజ్ , వాసవి హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు మాదారపు రాజేశ్వర్ , గందె గోవింద రాజులు , తొనుపునూరి అశోక్ కుమార్ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఈ రోజు జరిగిన హెల్త్ క్యాంపుకు శ్రీకర హాస్పిటల్, హైద్రాబాద్ వారు డా॥ అఖిల్ దాడి స్వయంగా పాల్గొన్నారు,వారితో పాటు డా॥ శివకుమార్ కోటా, డా॥ అన్వేష్ గౌడ్ కూడా పాల్గొనినారు.సుమారు ఈ క్యాంపులో 300 మంది పేషేంట్కు ఆర్థోపెడిక్ పరీక్షలు నిర్వహించి వారికి సలహాలు, ఉచితముగా మందులు కూడా ఇవ్వడము జరిగినది.హాజరయిన పేషంట్స్ ఈ రోజు ఎంతో విశేషముగా భావిస్తూ ఇంత మంచి సామాజిక సేవను ఏర్పాటు చేయడము చాలా సంతృప్తి పొందుతూ నిర్వాహకులు అందరికి శుభాకాంక్షలు ధన్యవాదములు తెలిపినారు.డా॥ అఖిల్ దాడి వారి బృందమునకు తమ యొక్క అమూల్యమైన సమయమును వరంగల్ ప్రజలకు అందించిన సందర్భముగా నిర్వాహకులు గట్టు మహేష్ బాబు, గంపా అమర్ నాథ్ , పడిశాల నాగరాజ్, మాదారపు రాజేశ్వర్ రావు, గందె గోవిందరాజులు, టి.అశోక్ కుమార్ అందరు అభినందనలు తెలిపినారు.




# ఘనంగా తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు

## ఎర్రబెల్లి స్వర్ణ జన్మదిన వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం నాడు తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కు తమ నివాసంలో ప్రత్యేకంగా కలిసి టీహృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారికి స్వీట్స్ తినిపించి, శాలువా తో ఘనంగా సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి, భవిష్యత్ లో వారు ఎన్నో ముఖ్య పదవులు అధిరోహించాలని, సుఖ సంతోషా లతో ఆయురారోగ్యాలతో వంద సంవత్సరాలు జీవించాలని కోరుకున్నారు, ఈరోజు కార్యక్రమం లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గిరిగిరి పుష్ప తదితరులు పాల్గొన్నారని సోమ లక్ష్మి ఈ సందర్బంగా తెలిపారు.



# తండ్రి లేని విద్యార్థినికి వాక్ ఫౌండేషన్ ద్వారా

## ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ వన్నాల వెంకటరమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ తూర్పు నియోజకవర్గం 23వ డివిజన్ కొత్తవాడకు చెందిన బీజేపీ సీనియర్ కార్యకర్త గాజర్ల విజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ వన్నాల వెంకటరమణ వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కూతురు గాజర్ల దేవన్న చదువు నిమిత్తం వాక్ ఫౌండేషన్ ద్వారా వారికి 10,000/- రూపాయిల ఆర్థిక సహాయం అందచేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ

డాక్టర్ వన్నాల వెంకటరమణ వాక్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సామాజిక సేవలు, వర్ధన్నపేట మండలంలోని పలు గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు ప్రతినెల వారికి బియ్యం పంపిణీ, వైద్య శిబిరాలు, పరీక్షల సమయంలో విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన మెటీరియల్ పంపిణీ మరియు నిరుపేద విద్యార్థులకు స్కూలు ఫీజు కొరకు ఆర్థిక సహాయం అందించుట లాంటి సేవ కార్యక్రమాలు చేబడుతున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా,ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముంద్రాతి వెంకటేశ్వర్లు మండల అధ్యక్షులు విప్ప సుధాకర్ , సీతా నాగరాజు , మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు వావిలాల శోభారాణి , మహిళా మోర్చా బిజెపి నాయకురాలు గాజర్ల సుశీల , కె.మౌనిక తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రద్దీ నివారణకు ఫ్రీ లెఫ్ట్‌ల ఏర్పాటు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ ఎల్అండ్ఓ రాయల ప్రభాకర్, ఏసీపీ ట్రాఫిక్ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో, కాజీపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకన్న ఆధ్వర్యంలో ట్రాఫిక్ రద్దీ నివారణకు పలు చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఔవీజ) సహకారంతో ఈ రోజు ఆదాలత్ జంక్షన్‌లో మూడు వైపులా, ఫారెస్ట్ ఆఫీస్ జంక్షన్‌లో ఒక వైపు మొత్తం 54 సిమెంట్ బ్లాక్‌లను ఏర్పాటు చేసి ఫ్రీ లెఫ్ట్ మార్గాలను అందుబాటులోకి తీసుకువచ్చారు.




# నేరాల నియంత్రణలో వ్యాపారస్తులు భాగస్వాములు కావాలి.





## వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నేరాల నియంత్రణలో వ్యాపారస్తులు భాగస్వాములు కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపిఎపి సూచించారు. నేరాల నియంత్రణలో సిసి కెమెరాల ప్రాధాన్యతపై సెంట్రల్ జోన్ పోలీసుల అధ్వర్యంలో నగరానికి చెందిన వ్యాపారస్తులకు స్థానిక అంబేద్కర్ శు క్రవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ప్రధాన రోడ్డు మార్గాల్లో వ్యాపారాలు నిర్వహించుకునే వ్యాపారస్తులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోని వ్యాపారస్తులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ ప్రజల భద్రత కల్పించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, అలాగని ఇంతమంది ప్రజలకు వ్యక్తిగత భద్రత కల్పించడం కష్టసాధ్యమని, నేరాల నియంత్రణలో పోలీసులు తమ వంతు కృషి చేస్తూనే వుంటారు. పూర్తి స్థాయిలో నేరాలు జరగకుండా వుండాలంటే ప్రతి ఒక్కరు పోలీసుల మాదిరిగా వ్యవహరిస్తూ పోలీసులకు సహకరిస్తే సమాజంలోని ప్రజలకు భద్రత కల్పించడం సులభమవుతుందని. ఇందులో భాగంగా ప్రతి వ్యాపారస్తుడు తప్పని సరిగా రోడ్డుపై దృష్యాలు కనిపించే విధంగా నాణ్యమైన ఒకటి లేదా రెండు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొవాల్సిన అవసరం ఎంతైన వుందని. ముఖ్యంగా 30రోజుల బ్యాకఆఫ్ వుండే విధంగా జాగ్రత్త పడాలని, వ్యాపారస్తులు సిసి కెమెరాలు ఎర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పరోక్షంగా భద్రత కల్పించినవారు అవుతారని, నేరాల నియంత్రణలో సిసి కెమెరాల చాలా కీలకంగా పనిచేస్తాయని, నేను సైతం కార్యక్రమము ద్వారా ప్రతి వ్యాపాస్తుడు సిసి కెమెరాల ఎర్పాటు చేసుకోవాలని, సిసి కెమెరాల నిఘాలో వున్నారాని తెలిస్తే నేరస్తులు నేరాల చేసేందుకుగా భయపడుతారని, అలాగే ప్రధాన రోడ్డు మార్గాలపై వ్యాపారం నిర్వహించుకునే వ్యాపాస్తులు రోడ్లపై జరిగే రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులను త్వరితగతిన హస్పటల్ తలించి వారి ప్రాణాలను నిలబెట్టెందుకు కృషి చేసివారికి కేంద్ర ప్రభుత్వం రాహవీర్ పథకంగా ద్వారా కలెక్టర్ చేతుల మీదుగా 25వేల రూపాయల నగదు పురస్కారం అందించబడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దారా కవిత, ఎసిపిలు నర్సింగరావు, సత్యనారయణతో పాటు ఇన్స్‌స్పెక్టర్లు,ఎస్.ఐలు వ్యాపారస్తులు పాల్గోన్నారు

# మడికొండ పోలీస్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన సీపీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపిఎస్ శుక్రవారం సందర్శించారు. ఈరోజు ఉదయం శిక్షణ కేంద్రాన్ని చేరుకున్న పోలీస్ కమిషనర్ కు శిక్షణా కేంద్రం పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించడంతో పాటు వివిధ అంశాలపై శిక్షణకై వచ్చే పోలీస్ అధికారులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, తరగతి గదులను పరిశీలించి.. ఈ కేంద్రం విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఇతర సిబ్బంది పనితీరును సీపీ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ కమిషనర్ వెంట అదనపు డీసీపీ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రమణ బాబు, ఇన్స్ స్పెక్టర్ రవికుమార్, ఆర్. ఐ సింహచలం శ్రీనివాస్, ఆర్. ఎస్. ఐ రవి తేజ తో పాటు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# అత్యవసర వేళల్లో వేగవంతమైన సమన్వయానికి వాకీటాకీలు.

## కమిషనర్ వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రోజువారీ విధి నిర్వహణలో అధికారులు వాకీటాకీలను సమర్థవంతంగా వినియోగించాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న సూచించారు.శుక్రవారం బల్దియా కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులకు వాకీటాకీలను అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదలు, అత్యవసర పరిస్థితుల్లో అధికారుల మధ్య వేగవంతమైన సమాచార మార్పిడి, సమన్వయానికి వాకీటాకీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించి, విధి నిర్వహణలో వాకీటాకీల వినియోగాన్ని పెంచాలని అధికారులకు సూచించారు



# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పాదయాత్ర షెడ్యూల్

## నేటి ఉదయం సుబ్లేడులో ప్రారంభం

## జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పర్యటన

## ఇదీ ఏ రాజకీయ పార్టీకి, ప్రభుత్వాలకు వ్యతిరేకం కాదు

## టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 21:**

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్- హెచ్ 2843), ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం నుంచి చేపట్టే పాదయాత్ర తొలిరోజు షెడ్యూల్ ను ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి శుక్రవారం విడుదల చేశారు. నైజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జర్నలిస్టు షోయబుల్లాఖాన్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన స్వస్థలం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని విగ్రహం వద్ద శనివారం ఉదయం 8.30 గంటలకు యాత్ర ప్రారంభ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9.30 నుంచి 10 గంటల వరకు సుబ్లేడులో యాత్ర కొనసాగుతుందన్నారు. 10.30 గంటలకు తిరుమలాయపాలెం చేరుకుంటుందన్నారు. అక్కడి జర్నలిస్టులతో సమావేశమై తహశీల్దారుకు వినతి పత్రం ఇస్తామని తెలిపారు. అక్కడి నుంచి నేరుగా మధ్యాహ్నం 12 గంటలకల్లా కూసుమంచి మండల కేంద్రానికి చేరుకుంటామని తెలిపారు. 2 గంటలకు యాత్ర కూసుమంచి నుంచి బయలుదేరి 3 గంటలకల్లా నేలకొండపల్లి మండల కేంద్రానికి చేరుకుంటుందని అన్నారు. అక్కడ తహశీల్దారుకు వినతి పత్రం ఇచ్చి, సమావేశం అనంతరం పాదయాత్ర ముందుకు సాగుతుందన్నారు. సాయంత్రం 4 గంటలకల్లా యాత్ర ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్ కు చేరుతుందని, అక్కడ నిర్వహించే సభతో పాలేరు నియోజకవర్గంలో పాదయాత్ర ముగుస్తుందని పేర్కొన్నారు.

ఏ రాజకీయ పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని తెలిపారు. జర్నలిస్టులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీని గుర్తు చేయటం కోసమే అన్నారు. తదుపరి షెడ్యూల్ ను ఆదివారం ప్రకటిస్తామన్నారు. జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చి యాత్రను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ చక్రవర్తి, జిల్లా కమిటీ సభ్యులు జానీపాష, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, అంజయ్య, పాలేరు నియోజకవర్గ నాయకులు యాసా లక్ష్మారెడ్డి, ఎన్డీ కర్ణ, పోలెపొంగు నాగరాజు, భూక్యా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పండుగలకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలి.

**బల్దియా కమిషనర్ టి.వెంకన్న.**

**మిలాద్-ఉన్-నబీ, వినాయక చవితి నిమజ్జన ముందస్తు చర్యలపై అధికారులతో సమీక్షించిన కమిషనర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరం లో వివిధ పండుగలను ప్రశాంత వాతావరణంలో, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు గ్రేటర్ వరంగల్ మహా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జీడబ్ల్యూఎంసి కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇంజనీరింగ్, శానిటేషన్,టౌన్ ప్లానింగ్,హార్టికల్చర్ తదితర సంబంధిత విభాగాల అధికారులతో కమిషనర్ సమావేశమై రాబోయే పండుగల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. పండుగలకు ముందుగానే అన్ని పనులను పూర్తి చేసి, అవసరమైన మౌళిక సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ నెల 26న మిలాద్ ఉన్ నబీ సందర్భంగా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమాలు జరిగే ప్రాంతాలు, ప్రధాన రహదారులు, ప్రార్థనా స్థలాల పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ, లైటింగ్, రహదారుల మరమ్మతులు తదితర పనులను పర్యవేక్షించి పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలోని నిమజ్జన ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను ముందుగానే ఏర్పాటు చేయాలని కమిషనర్ తెలిపారు. హనుమకొండ పరిధిలో 19 ప్రాంతాలు, వరంగల్ పరిధిలో 18 ప్రాంతాల్లో నిమజ్జన ఏర్పాట్లు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. హన్మకొండ పరిధి పద్మాక్షి దేవాలయం, సిద్ధేశ్వర దేవాలయం, బంధం చెరువు, భీమారం, కడిపికొండ వరంగల్ పరిధి చిన్నవడ్డేపల్లి చెరువు, ఉర్సుగుట్ట, కట్టమల్లన్న చెరువు తదితర ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాలకు వెళ్లే అప్రోచ్ రోడ్ల మరమత్తులతో పాటు రహదారుల్లో గుంతల పూడ్చివేత, గ్రౌండ్ లెవలింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని, నిమజ్జనం జరిగే చెరువులలో ట్రాష్ కలెక్టర్ యంత్రం తో గుర్రపు డెక్కను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో చెరువుల్లో డీ-సిల్టింగ్ చేపట్టి నిమజ్జనానికి అనువైన పరిస్థితులను కల్పించాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో



తగినంత లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని, అవసరమైన చోట్ల సి సి కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం మంచినీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచడంతో పాటు నిమజ్జన ప్రాంతాల్లో డయాస్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు, తెప్పలు, బోట్లను అవసరమైన మేరకు సిద్ధంగా ఉంచాలని, నిమజ్జన ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి నిమజ్జనం అనంతరం కూడా ఆయా ప్రాంతాల్లో వెంటనే పారిశుధ్య చర్యలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. పండుగల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇంజనీరింగ్, శానిటేషన్, ఇతర సంబంధిత విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట్ల తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ ఈ రాజ్ కుమార్, సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, సి హెచ్ ఓ లక్ష్మారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్, శానిటేషన్, తదితర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# యువతను విస్మరిస్తే పతనం తప్పదు

**దిమాగి నక్సల్స్ ప్రకటన అసహనానికి నిదర్శనం**

**అధ్యయనం పోరాటం అలవర్చుకోవాలి**

**యువజన సమాఖ్య జిల్లా మహాసభలో కూనంనేని.**

**పోరాటాల కాణాచి యువజన సమాఖ్య: ధర్మేంద్ర, వల్లీ**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 21:

పాలకులు యువతను విస్మరిస్తే పతనం తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఉపాధి ఉద్యోగ రంగాలు పొట్టి పోతున్నాయని తద్వారా దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని ఉపాధి లేక యువశక్తి నిర్వీర్యం అవుతుందని ఆయన తెలిపారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఖమ్మం జిల్లా 25వ మహాసభలు శుక్రవారం చింతకాని మండలం కొదుమూరు గ్రామంలో పగడాల భరత్ ప్రాంగణంలో జరిగింది. మహాసభకు ముందు గ్రామంలో వందలాది మంది యువకులు భారీ ప్రదర్శన నిర్వహించారు మహాసభ ప్రారంభ సూచికగా ఏఐవైఎఫ్ పతాకాన్ని కొండపర్తి గోవిందరావు అమరవీరుల స్థూపాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. మహమ్మద్ గౌస్ పాషా అబ్బూరి మహేష్ దండి శ్రీజ మామిడి కిరణ్ యమునా అధ్యక్ష వర్గంగా వ్యవహ రించిన మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ యువజన సమాఖ్య కార్యకర్తలు సామాజిక కర్తవ్యాన్ని నెరవేర్చే క్రమంలో ముందు వరుసలో నిలబడాలని సూచించారు దేశ జనాభాలో సగం కలిగిన యువత హక్కుల కోసం పోరాడాలని పోరాడకుండా ఏ హక్కులు సాధించబడలేదన్నారు. సమాజాన్ని మార్చగలిగే శక్తి యువతరానికి ఉందని అందుకే చైతన్యవంతులైన ఈ తరాన్ని చూసి మోడీ భయపడుతున్నాడని సాంబశివరావు తెలిపారు మోడీ విధానాల కారణంగా యువత తీవ్ర అసహనానికి గురైందని అసహనం నుంచి ఆవేశం వచ్చిందని దీంతో మోడీ తలవంచక తప్పలేదని ఆయన తెలిపారు. యువతరం ముఖ్యంగా జెన్ జి వీధుల్లోకి పోరాట మార్గం ఎంచుకోవటంతో మోడీ అహంకారం పై తొలివేటు పడిందన్నారు అందుకే స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా,"' దిమాగి నక్సల్స్ " అన్న పదాన్ని తెరపైకి తెచ్చి ప్రశ్నించే వారిని దిమాగి నక్సల్స్ గా ముద్ర వేసి నిర్బంధించే ప్రయత్నం చేస్తుందని కూనంనేని తెలిపారు మావోయిస్టులను లేదా కమ్యూనిస్టులను భౌతికంగా హతమార్చిన భావజాలాన్ని మాత్రం అంతమందించడం ఎవరి తరం కాదన్నారు భావజాలాన్ని తుద ముట్టించేందుకు దిమాగి నక్సల్స్ పేరుతో నిర్బంధాలు హతమార్చడం లాంటి చర్యలకు పాల్పడే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ ఉన్న ఉద్యోగాలను




ఊడగొడుతున్నారని మోడీ కేవలం అంబానీ అదా నీ కోసం ప్రధానిగా పనిచేస్తున్నారని కూనంనేని ఆరోపించారు ప్రపంచవ్యాప్తంగా వామపక్ష భావజాలం పెరుగుతుందని పెట్టుబడిదారీ దేశం అమెరికాలో ట్రంప్ కు వ్యతిరేకంగా సోషలిస్టులు వరుస విజయాలు సాధిస్తున్నారని న్యూయార్క్ మేయర్ ను సోషలిస్టు భావజాలం ఉన్న వ్యక్తి గెలుచుకున్నారన్నారు సమాజచోదక శక్తి యువతేనని మారిన మారుతున్న పరిణామాలు నిరంతరం అధ్యయనం చేస్తూ పోరాట తత్వాన్ని అలవర్చుకోవాలి యువత సైతాంతిక నైతిక శారీరక బలాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. పోరాటాల కాణాచి ఏఐవైఎఫ్ వలీ- ధర్మేంద్ర భారతదేశ యువజనోద్యమాలకు దిక్సూచి ఏఐవైఎఫ్ అని పోరాటాల కాణాచిగా పేరుగాంచిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలివుల్లా ఖాద్రి, కల్లూరి ధర్మేంద్ర తెలిపారు యువజన సమాఖ్య మహాసభలో వారు మాట్లాడుతూ పాలకులు యువతకు సంబంధించిన ఏ పథకాలను అమలు చేయడం లేదని ఆరోపించారు యువతకు ఉపాధి ఉద్యోగాల కోసం ఏఐవైఎఫ్ పోరాడుతుందని వారు తెలిపారు ఉద్యోగ ఉపాధి కల్పనకు సంబంధించి పాలకులు కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధన కోసం పోరాడుతామని వలి ధర్మేంద్ర తెలిపారు ఈ మహాసభల్లో సిపిఐ జాతీయ సమితి సభ్యుల భాగం హేమంతరావు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి , కొండపర్తి గోవిందరావు నానబాల రామకృష్ణ తదితరులు ప్రసంగించగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, షేక్ జానీ మియా ఏపూరిలతాదేవి బిజె క్లెమెంట్ పలువురు జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లికార్జునరావు కూచిపూడి రవి ఆహ్వాన సంఘం అధ్యక్షులు కొల్లి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి దూసరి గోపాలరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు రామకృష్ణ లక్ష్మణ్, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీనాథ్ రెడ్డి శ్రావణ్, చింతల రమేష్, కొల్లి రవి తదితరులు పాల్గొన్నారు

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**

నీలగిరి వార్త ప్రతినిది

అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులు, ప్రసూతి విభాగం, ఐసీయూ, రక్త పరీక్షల ల్యాబ్‌లను పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, మందులు, ఆసుపత్రిలోని సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో బాధపడుతూ వైద్యసేవలకు వచ్చే ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ పరిశుభ్రంగా ఉందని అభినందించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కొత్త నియామకాల ద్వారా వైద్యులు, సిబ్బంది అందుబాటులోకి రావడం, మాతా శిశు సంరక్షణ సేవలు, ప్రసవాల సంఖ్య పెరుగుతుండటం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. రోగుల నమూనాలను టీ-హబ్‌కు పంపించి పరీక్షల నివేదికలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యాధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చిన మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించారు. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలు కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. కోసం ఐస్ లైన్డ్ రిఫ్రిజిరేటర్లు (ILR) మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్డుల్లో ర్యాక్‌లు, డిస్పోజల్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అల్ట్రాసౌండ్ మిషన్ ప్రోబ్ సమస్యను పరిష్కరించి, యంత్రాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. మహదేవ్‌పూర్ సామాజిక ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, నియామకానికి మీకు తెలిసిన మిత్రులు ఉంటే నియామకానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. పాము, తేలు వంటి విష జంతువుల మందులు, ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆసుపత్రుల సమన్వయ అధికారి డా శ్రీకాంత్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ వసంత రావు వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వల్లబి రామాలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**ఎస్ఎస్ వేదిక ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజోత్సవవంశ్రీ**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 21:

వరలక్ష్మి వ్రతం దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక సమరసతా వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో శుక్రవారం ఘనంగా సామూహిక కుంకుమ పూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని మహిళా భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారు లక్ష్మీదేవి విగ్రహాన్ని పూల మాలలతో అలంకరించారు. రామాలయ పూజారి అనంతరాములు ఈ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక సమరసతా వేదిక (ఎస్ ఎస్ వి వి) కమిటీ సభ్యులు గాజులు, పండ్లు, పసుపు, కుంకుమ, పూలు, రైక పిటిలు, తమలపాకులు, వక్కలు తదితర పూజ సామాగ్రి మహిళ భక్తులకు అందజేశారు. వీటితో ముత్తయిదువులందరూ గౌరమ్మ పూజలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు, ఫలహారాలు అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కార్యదర్శి కీసర జైపాల్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ కర్ణాటి రామకృష్ణారెడ్డి వరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక మహిళా ప్రముక్ రుక్మిణి మాట్లాడుతూ స్త్రీ సంతోషంగా ఉంటేనే సమాజం సంతోషంగా ఉంటుందని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ వరలక్ష్మి వ్రతాన్ని చేసుకుంటే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందని అన్నారు. ప్రతి మహిళ ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. సామూహిక వ్రతాలు చేయటం వలన సమాజంలో నెలకొన్న అంతరాలు తొలగిపోతాయని ఆమె అన్నారు. భారతదేశ విశ్వ గురు స్థానానికి చేరడానికి ప్రతి మహిళ ఇలాంటి పూజా కార్యక్రమాలలో పాల్గొని మరింత ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినపల్లి కోటిరెడ్డి, ఖమ్మం విభాగ్ ప్రముఖ ఎలమందల మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రేటి గోపి, ఉపాధ్యక్షులు తీగ రాములు, జిల్లా మహిళా ప్రముఖ శ్రీదేవి, జిల్లా కోశాధికారి రాజు, ఉప్పల సత్యనారాయణ రెడ్డి, కళావిభాగం ప్రముఖ సాయి తదితరులు పాల్గొన్నారు.





# సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాలు..

నీలగిరి వార్త ప్రతినిది

నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో శుక్రవారం సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ 650వ, జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కలశ్ వందన్ అభియాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు క్రాంతి కిరణ్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ప్రవీణ్ బాగడి, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్, పదాధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురు రవిదాస్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మిక, సామాజిక సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం, మానవతా మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వ సందేశాన్ని చాటిన మహనీయుడు గురు రవిదాస్ మహారాజ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు..





# బీఆర్ఎస్ నాయకుని పై జరిగిన దాడి నిరాధారం

నీలగిరి వార్త ప్రతినిది

: మాజీ ఆత్మచైర్మన్ చక్రపాణి పై బుధవారం జరిగిన దాడి పూర్తి అవాస్తావ మని,సంఘటన జరిగిన సమయం లో కరీంనగర్ లో ఉన్నామని టేకులగూడెం క్వారీ నిర్వాహకులు ప్రవీణ్ రెడ్డి, విక్రమ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటీడిఏ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఇసుక క్వారీ లావాదేవీలా విషయంలో 20 లక్షలు ఇవ్వాల్సి ఉండగా క్వారీ నిర్వాహకులు ఇస్తామని తెలిపిన క్వారి కి వచ్చిన బిల్ మొత్తం స్వాహా చేసే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీకి పైడాకుల అశోక్ మరియు లచుపటేల్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ విషయం పై మాకు ఎలాంటి సమందం లేదని ములుగు ఎస్పీ కి పిర్యాదు చేశామని, నిజానిర్ధారణ చేయాలనీ కోరామన్నారు. బీఆర్ఎస్ నేత వై.సతీష్ రెడ్డీ అండతో మా స్వంత,గత విబేధాలతో కాంగ్రెస్ పార్టీకి అంటగడుతున్నారు అని మండి పడ్డారు . కాంగ్రెస్ పార్టీకి మాకు ఎలాంటి సంబంధం లేదని క్వారి నిర్వాహకులు విక్రమ్ రెడ్డీ, ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

# వరాల దేవుడు శ్రీ ఆది వరహస్వామి..






### రాష్ట్రంలోనే ప్రసిద్ధమైన క్షేత్రం..
### శ్రావణంలో జయంతి ఉత్సవాలు..
### కోరిన కోర్కెలు తీర్చే స్వామి శ్రీ ఆదివారహ స్వామి.

**నీలగిరి వార్త ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్ గ్రామంలో స్వయంభూగా వెలసిన స్వా మి శ్రీ ఆదివరాహస్వామి. ఆ స్వామి అవతరించిన మాసం ఈ పవిత్ర శ్రావణ మాసం.శ్రీ మహావిష్ణువు యొక్క దశావ తారాలలో వరాహావతారం ప్రసిద్ధమై నది. హిరణ్యాక్షుడు భూమిని చాపగా చుట్టి సముద్రగర్భంలో దాక్కున్నప్పుడు ఆదివరాహ రూపముగా వచ్చి భూదేవిని ఉద్ధరించాడు ఆ శ్రీమన్నారాయణుడు. ఆ స్వామి యొక్క అవతారాలలో ఇది మూడవది. అలాంటి మహిమాన్వితమైన వరాహస్వామికి మన దేశంలో ఆలయా లు చాలా తక్కువ. మన తెలుగు రాష్ట్రాల లో కేవలం స్వయంభూ వరాహ దేవాల యాలు రెండు ప్రాంతాల్లో దర్శనమి స్తాయి. అందులో ఒకటి తిరుమలపై, మరొకటి కమాన్ పూర్ గ్రామంలో ఉండడం విశేషం. తిరుమల కొండపై ప్రథమ పూజలను వేంకటేశ్వరస్వామి కంటే ముందు వరాహస్వామి అందుకుం టాడు. ఎందుకంటే కలియుగ ప్రారం భంలో శ్రీవారు లక్ష్మీదేవిని వెతుక్కుంటూ వైకుంఠం నుంచి భూమికి దిగివచ్చిన పుడు వరాహస్వామి ఆయనకు ఆశ్రయమిచ్చారని పురాణ కథనం. అందుకు ప్రతీకగా తిరుమలను సందర్శించే భక్తులు తొలుత వరాహస్వామిని దర్శించాకే తనను దర్శించాలని నియమాన్ని ఏర్పరిచినాడు వేంకటేశ్వరస్వామి.అలాగే మన కమాన్ పూర్ ఒక శిలపై ఆదివరాహస్వామి వెలిసారు. చారిత్రాత్మకంగా ప్రసిద్ధి చెందిన ఈ స్వామి క్షేత్రం ప్రత్యేకత ఏమిటంటే ప్రతి సంవత్సరం కొంత కొంత పెరుగుతూ ఉంటాడు. అలాగే పూర్వం వెంట్రుకలు కూడా కనబడటం విశేషం. 600 సంవత్సరముల క్రితం ఋషి తపస్సు చేస్తే కలలో దర్శనమిచ్చి ఋషి కోరిక మేరకు శిలపై వరాహావతారంలో వెలిసారు. దేశ విదేశముల నుండి భక్తులు వచ్చి ఈ స్వామిని దర్శించుకుంటారు. అలాగే నవగ్రహ దోషములు అన్ని ఈ స్వామి దర్శనం వల్ల తొలుగుతాయి. సంతాన, భూ, ధన, విద్యా ఉద్యోగ, వివాహాది సమస్యలు ఉన్నవారు ఈ స్వామిని ప్రార్థించి బాధలు పోగొట్టుకుని మొక్కులు తీర్చుకుంటారు. సకల శుభాలను ప్రసాదించే సిద్ధి వరాహక్షేత్రం ఇది అని భక్తుల పరమ విశ్వాసము.అలాంటి ఆదివరాహస్వామికి మూడురోజుల పాటు జయంత్యుత్సవాలు జరుగుచున్నవి. ఇందులో ఈనెల 23వ తేదీ నుండి26 వ తేదీ వరకు ఆదివరాహస్వామి జయంతి సందర్భంగా 108 కలశాలతో అభిషేకము జరుగును కనుక మనమందరం స్వామివారి జయంత్యుత్సవాలలో పాల్గొని స్వామివారి కరుణా కటాక్ష వీక్షణాలకు పాత్రులమ వుదాం.శ్రీ ఆదివరాహస్వామి దర్శనం సర్వ పాప వినాశనం. అలాగే ఇక్కడ స్వామి వారి పాదా ముద్రలు స్పష్టంగా కనిపిస్తాయి. మరో బండపై ఈ పాదముద్రలు దర్శనం ఇవ్వడం జరుగుతుంది. గత 30 సంవత్స రాల క్రితం ఆలయ ప్రాంగణాన్ని సంస్థ వారు డోజర్ పెట్టి చదును చేస్తున్న సమయంలో ఆ డోజర్ కు పాదముద్రల తాకడంతో డోజర్ అక్కడే నిలిచిపోయింది. దీంతో తీరా చూడగా అక్కడ స్వామివారి పాదాలు దర్శనమిచ్చాయి. ఒక భక్తుడు తమ కోరికలు తీరిస్తే మందిరా న్ని నిర్మిస్తానని మొక్కలు మొక్కుకోగా అప్పుడు స్వామి వారు మొక్కలు తీర్చారు. అనంతరం ఆయన పైన గుడి కట్టేందుకు సిద్ధం కాగా స్వామి వారు కలలో కనిపించి ఇక్కడ గుడి కట్టకూడదని చెప్పడంతో ఆ భక్తుడు విరమించుకున్నాడు. ఆలయ ఆవరణలో సుబ్రహ్మణ్యస్వామి నాగదేవత కూడా కనిపిస్తారు. ప్రతి ఆదివారం వేలాది మంది భక్తులతో కెక్కిరిసిపోతుంది,. భక్తులు నిత్యం అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అలాగే స్వామివారి జయంతి ఉత్సవాలకు ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఆలయ ఈవో కొసనకాంతరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కల్వకుంట్ల వరప్రసాదాచార్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే అసంపూర్తిగా ఉన్న రోడ్డుకు మంత్రి శ్రీధర్ బాబు 90 లక్షల రూపాయల నిధులతో రోడ్డును పూర్తి చేయించారు. నాలుగు రోజులపాటు జరిగే జయంతి ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఆంధ్ర ప్రాంతం నుండి సైతం భక్తులు భారీ ఎత్తున హాజరుకానున్నారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలి...ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్....ఈనెల 23 నుండి 26వ తేదీ వరకు నిర్వహించే శ్రీ ఆదివరాహస్వామి జయంతి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని శ్రీ ఆది వరహాస్వామి ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ కోరారు. భక్తుల సౌకర్యార్థం పూర్తి ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద అన్ని బస్సులు నిలుపుదల చేస్తాయని పేర్కొన్నారు. జయంతి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు.



## బోనం మీద బోనం అనే గొప్ప బోనాల పాటను

### కల్కి సినీమా డైరెక్టర్ నాగ్ అశ్విన్ చేతుల మీదుగా ఈ పాట ను విడుదల

**నీలగిరి వార్త ప్రతినిది**

బోనం మీద బోనం ఉమ్మడి పాలమూరు జిల్లా నాగర్ కర్నూల్ కి చెందిన యువకులు నూతన ఉత్తేజంతో మన సాంప్రదాయ బోనాల పండుగ లో భాగంగా బోనం మీద బోనం అనే గొప్ప బోనాల పాటను ఈ రోజు శుక్రవారం హైదరాబాద్ ఫిలింనగర్ లోని వైజయంతి మూవీస్ కార్యాలయంలో ప్రముఖ డైరెక్టర్ ( కల్కి సినీమా డైరెక్టర్) నాగ్ అశ్విన్ గారి చేతుల మీదుగా ఈ పాట ను విడుదల చేయడమైనది.ఈ సందర్భంగా నాగ్ అశ్విన్ మాట్లాడుతూ మన జిల్లా యువకులు ఇంత పెద్ద ఎత్తున వారి యొక్క నైపుణ్యతను కలను నమ్ముకుని వారు చేసిన ఈ బోనం మీద బోనం సాంగ్ చాలా అద్భుతంగా ఉంది, ఇలాంటి యువకులకు కళామతల్లి దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని వీరందరూ కూడా రానున్న రోజుల్లో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నా.ఈ పాట చాలా అద్భుతంగా తెలంగాణ ప్రాంతంలో బోనాలకు ఉన్న ప్రాముఖ్యత గురించి మనందరికీ తెలిసిందే, బోనాల పండుగా గొప్పతనం గురించి ఈ పాట చిత్రికరణ చేయడం చాలా మంచి శుభ పరిణామమని వారు అనడం జరిగింది. ఈ పాటను మనమందరం ఆదరించి మన ప్రాంతానికి చెందిన యువకులను ప్రోత్సహించాలని మనమంతా యువకులకు మద్దతుగా నిలవాలని నాగ్ అశ్విన్ గారు కోరడం జరిగింది.




## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన సర్పంచ్ రమ.

**నీలగిరి వార్త ప్రతినిది.**

పాలకుర్తి మండలంలోని గన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామ అభివృద్ధిలో భాగంగా సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ సూరరమ మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ప్రారంభించారు.గ్రామంలో అభివృద్ధి పనుల కోసం డి ఎం ఎఫ్ టినిధులు కేటాయించాలని గౌరవ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించి గ్రామానికి రూ.15 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులు మంజూరు చేశారు.ఈ నిధుల్లో భాగంగా రూ.5 లక్షల వ్యయంతో ఓర్సు ఎల్లస్వామి ఇంటి నుంచి నర్ర కుమార్ ఇంటి వరకు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. డ్రైనేజీ నిర్మాణంతో గ్రామ ప్రజలకు మురుగు నీటి సమస్య నుంచి ఉపశమనం కలగడంతో పాటు పారిశుధ్యం మెరుగుపడుతుందని స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లిఉపసర్పంచ్ ముత్యాల ఉదయ్ వార్డు సభ్యులు కోమిరే జ్యోతి రాజు, కంకటి శ్రీనివాస్ గౌడ్, సూర స్వరూప, సూర చిన్న మల్లయ్య, తపట్ల మోహన్, చొక్కాల వైష్ణవి--ఉదయ్, ఓల్లెపు అంజు కుమార్ సట్ల అశోక్, కొండ్రా సాయి, జంపాల శారదా, మాజీ వార్డు సభ్యులు ఓర్సు ఎల్లస్వామి, సంపంగి కుమార్, కోమిరే సురేష్, బాధవత్ శంకర్ నాయక్, కోమిరే శంకర్, ధరంగుల మొగిలి తదితరులు పాల్గొన్నారు.





# మణుగూరులో ఇష్టానుసారంగా బిర్యానీ, చికెన్ మంచూరియా, ఫ్రైడ్ రైస్ విక్రయాలు..!

### ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు ఏవి...
### అధికారుల పర్యవేక్షణ కరువు

**నీలగిరి వార్త ప్రతినిది**

మణుగూరు ఏజెన్సీ ప్రాంతమైన మణుగూ రు పట్టణ ప్రధాన రహదారిపై బిర్యానీ, చికెన్ మంచూరియా, వెజ్ మంచూ రియా, చికెన్ ఫ్రైడ్ రైస్ తదితర ఆహార పదార్థాల స్టాల్స్, చిన్న హోటళ్లు, రెస్టారెం ట్లు ఇష్టానుసారంగా వెలుస్తున్నా యనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయి తే ఆయా దుకాణాల్లో ఆహార భద్ర తా ప్రమా ణాలు పాటిస్తున్నారా పరిశుభ్రత ను ఎలాంటి స్థాయిలో నిర్వహిస్తు న్నారు నాణ్యమైన ముడి పదార్థాలనే విని యోగి స్తున్నారా అనే అంశాలపై సంబం ధిత అధికారులు తనిఖీలు నిర్వహిస్తు న్నారా అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవు తున్నా యి.ముఖ్యంగా స్టాల్స్, హోటళ్లలో ఆహార పదార్థాలను ఎంతసేపు నిల్వ చేస్తున్నారు మిగిలిపోయిన ఆహారాన్ని మరుసటి రోజు విక్రయిస్తున్నారా వంట కు ఉపయోగించే నూనె నాణ్యత ఎలా ఉంది మాంసాహార పదార్థాలను పరిశుభ్రంగా, తగిన ఉష్ణోగ్ర తల్లో నిల్వ చేస్తున్నా రా ఆహార తయారీ ప్రాంతాల్లో పరిశుభ్రత పరిస్థితులు ఎలా ఉన్నాయి అనే విషయా లను అధికారులు పరిశీలించా ల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతు న్నారు.బిర్యానీ, చికెన్ మంచూ రియా, చికెన్ ఫ్రైడ్ రైస్ వంటి పదార్థా లను చిన్నారులు, యువత అధికంగా తీసుకుంటున్న నేపథ్యంలో ఆహార నాణ్యతపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. నాసిరకం ముడి పదా ర్థాలు లేదా అపరిశుభ్రమైన వాతావర ణంలో తయారైన ఆహారం విక్రయిస్తే ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు.అయితే పట్టణంలో ఇలాంటి ఆహార విక్రయ కేంద్రాలు పెరుగు తున్న ప్పటికీ సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికా రులు, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో ఎంతవరకు తనిఖీలు నిర్వహిస్తున్నారో స్పష్టం చేయాల ని ప్రజలు కోరుతున్నారు.మణుగూరు ప్రధాన రహదారిపై ఉన్న హోటళ్లు, రెస్టా



ంట్లు, ఫుడ్ స్టాల్స్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ఆహార నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానం, అనుమతులు తదితర అం శాలను పరిశీలించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లం ఘించిన ట్లు తేలితే సంబంధిత వారిపై చట్టప్ర కారం చర్యలు తీసుకోవాలని కోరు తున్నా రు.ప్రజల ఆరోగ్యంతో ముడిప డి ఉన్న ఆహార భద్రత అంశాన్ని అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే ప్రత్యేక తనిఖీలకు శ్రీకారం చుట్టాలని మణుగూ రు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యాబుద్ధులు నేర్పిన గురువును హతమార్చడం దారుణం.

### ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణ సాగర్ నేత..

**నీలగిరి వార్త ప్రతినిది**



నల్గొండ జిల్లా కొండమల్లిలో నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి పై జరిగిన హత్య తీవ్ర దిగ్భ్రాంతికి కలత చెందాను, విద్యాబుద్ధులు నేర్పిన గురువుని హతమార్చ డం అత్యంత ్యయం చేయాలని తల్లిదం డ్రులు చదువుతోపాటు వారి ప్రవర్తనని స్నేహాలను అలవాట్లపై దృష్టి పెట్టాలని యువత మత్తుపదార్థాల నుంచి ఉండేం దుకు కఠినంగా చర్యలు తీసుకోవాలని పాఠ శాలలో నైతిక విలువలు గురించి ప్రత్యేకం గా స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు చేయిం చాలని,ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత జమ్మికుంటలో జరిపిన విలేకరుల సమావేశంలో తెలిపారు..

# ఎత్తయిన ధర్మ ధ్వజాన్ని ప్రతిష్టించడం చారిత్రాత్మకం





### ఖిల్లా రామాలయ ఆవరణలో భూమి పూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్....

**నీలగిరి వార్త ప్రతినిది**

చారిత్రాత్మకమైన ఖిల్లా రామాలయంలో ఎత్తయిన ధర్మ ధ్వజాన్ని ప్రతిష్టించడం చారిత్రాత్మకమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాఖిల్లా రామాలయంలో 101 అడుగుల ధ్మ ధ్వజాన్ని ఏర్పాటు చేపిలుపునిచ్చారు. ధర్మ కార్యానికి హిందువులంతా ఏకమవ్వాల న్నారు. నగరవాసులందరికీ కనపడేలా ఎత్తైన ధ్వ జాన్ని ప్రతిష్టించడం అభినందనీ యమ న్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గురుప్రసాద్, కార్యదర్శి మారయ్య గౌడ్, మాజీ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా, కోశాధికారి వాసు, గంట లింగం, హిందూ సంస్థల ప్రతినిధులు నరేష్, ప్రవీణ్, సూరి, సంతోష్, సాయిరాం, సాయి, సందీప్, బీజేపీ కార్పొరేటర్లు, వీహెచ్ పీ, భజరంగ్ దళ్, ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణతో ఉపాధి అవకాశాలు పెంచుకోవాలి

## నసురుల్లాబాద్ మండల ఎంపీడీవో రవి ఈశ్వర్ గౌడ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నసురుల్లాబాద్ మండల కేంద్రంలో గల కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆర్సేటి ఆధ్వర్యంలో ఉచిత సీసీటీవీ కెమెరా ఫిట్టింగు శిక్షణ ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నసురుల్లాబాద్ మండల ఎంపీడీవో రవి ఈశ్వర్ గౌడ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్సెటీ ఉచిత శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలను పెంచుకోవచ్చని, ఆర్థికంగా బలపడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ అమర్ సింగ్, డీఎస్టీ రాజశేఖర్ రెడ్డి, అధ్యాపకులు జీవన్ నాయక్, సూర్యతేజ, సంస్థ ప్రతినిధులు శ్రీకాంత్, శిక్షణార్థులు పాల్గొన్నారు.



# కామారెడ్డిలో శాంతియుతంగా మిలాద్ ఉన్ నభి రోజున భారీ ర్యాలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా మార్కజ్ ఎ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇస్లాం ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా ఈ సంవత్సరం మహమ్మద్ ప్రవక్త మిలాద్ ఉన్ నభి రోజున ముస్లిం మత సోదరులు శాంతి యుతంగా భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త శాంతి మార్గంలో నడిచారని వారి మార్గంలోని మేము కూడా నడుస్తామని వివరించారు. ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల నుండి పర్మిషన్లు సైతం తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మొహమ్మద్ నజీరుద్దీన్ అహ్మద్, ఉపాధ్యక్షులు మొహమ్మద్ ముషరఫ్, జనరల్ సెక్రెటరీ అబ్దుల్ మజీద్, ప్రోగ్రాం డైరెక్టర్స్ మహమ్మద్ నాహిద్ హుస్సేన్, మొహమ్మద్ నౌ సీన్, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

**నీలగిరి వార్త:**

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం రెవెన్యూ, ఇరిగేషన్, మెగా కంపెనీ అధికారులతో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ, కాలువల నిర్మాణ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు పనుల్లో జాప్యం లేకుండా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో వేగవంతం చేయాలని సూచించారు. భూ సేకరణకు సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భూ సేకరణకు అవసరమైన భూముల సర్వే ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, సర్వేకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు అందచేయాలని ఆదేశించారు.కాలువల నిర్మాణ పనులతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన ఇతర పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, పనుల అమలులో ఎదురవుతున్న సమస్యలను శాఖల మధ్య సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ప్రాజెక్టు పనులు పూర్తయ్యేలా రెవెన్యూ, ఇరిగేషన్, సంబంధిత సంస్థల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. పనుల పురోగతిపై నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం ఆర్డీఓ రవీందర్, తహసీల్దార్లు, ఇరిగేషన్ ఇంజినీర్లు, మెగా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డైరీ కళాశాలలో ఖాళీలను భర్తీ చేస్తాం

**రూ.6.50 కోట్లతో నూతన భవనం ప్రారంభం**

**త్వరలోనే కళాశాలలో పీజీ తరగతుల ఏర్పాటుకు కృషి**

**కళాశాలను రాష్ట్రంలోనే అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతాం..... వెటర్నరీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ జ్ఞాన ప్రకాష్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

**సుందర్:**

కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాలలో నూతన భవన ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేశ, విదేశాల్లో స్థిరపడిన కళాశాల పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా దొడ్ల డైరీ సంస్థ సహకారంతో రూ.6.50 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని పశువైద్య కళాశాల వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ జ్ఞాన ప్రకాష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వెటర్నరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ.. నూతన భవన నిర్మాణానికి దొడ్ల డైరీ వారి సహకారంతో 6.5 కోట్ల రూపాయలతో భవన నిర్మాణం పూర్తి చేసి మాకు అప్పగించిన సందర్భంగా దొడ్డ డైరీ ఎండి సునీల్ రెడ్డి, సీఈవో బివికే రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. డైరీ టెక్నాలజీ విద్యను అభ్యసించిన విద్యార్థులకు భవిష్యత్తులో ఉజ్వల అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కళాశాలను ఉన్నతమైన ప్రమాణాలతో తీర్చిదిద్ది ఖాళీలను వెంటనే భర్తీ చేసేందుకు కృషి చేస్తానన్నారు. త్వరలోనే పీజీ తరగతులను ప్రారంభించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలోనే ఏకైక డైరీ కళాశాల అన్ని అంగులతో ఏర్పాటు చేశామన్నారు. అనంతరం దొడ్ల డైరీ చైర్మన్ సునీల్ రెడ్డి మాట్లాడుతూ నూతన భవన నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేశామన్నారు. దీంతో మరింత మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు దొడ్ల డైరీ ఎప్పటికే కృషి చేస్తుందన్నారు.కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం సుమారు 40 దేశాల్లో స్థిరపడి ఉన్నతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారని సునీల్‌రెడ్డి తెలిపారు. కళాశాలను అన్ని హంగులతో అభివృద్ధి చేయడంతో పాటు తరగతి గదులను విస్తరించి మరింత మంది విద్యార్థులకు డైరీ టెక్నాలజీ విద్యను అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. తద్వారా ఉపాధి అవకాశాలు కూడా మరింత పెరుగుతాయని పేర్కొన్నారు.దేశ, విదేశాల నుంచి ప్రత్యేకంగా తరలివచ్చి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు.



భవిష్యత్తులో కళాశాలను మరింత సుందరంగా, ఆధునిక వసతులతో తీర్చిదిద్దేందుకు పూర్వ విద్యార్థులు ఆర్థిక సహకారం అందించాలని, అవసరమైన నిధులు సమకూర్చి రాష్ట్రంలోనే అత్యున్నత ప్రమాణాలతో డైరీ టెక్నాలజీ కళాశాలను తీర్చిదిద్దే సంకల్పంతో ముందుకు సాగుతామని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో దొడ్ల డైరీ సీఈఓ బీవీకే రెడ్డి, పశు వైద్య కళాశాల రిజిస్టర్ డాక్టర్ శరత్‌చంద్ర, కళాశాల తొలి ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, ప్రొఫెసర్లు రాజారత్నం, హనుమంతరావు, భాస్కర్‌రెడ్డి, కిషన్‌కుమార్, కళాశాల అసోసియేషన్ డీన్ డాక్టర్ సురేష్ రాథోడ్, ప్రొఫెసర్ ఉమాపతి, స్వర్ణలత, అధ్యాపక బృందం, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణపై కలెక్టర్ కీలక ఆదేశాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు తదితర అంశాలపై నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి జిల్లా క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, నీటిపారుదల ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తయ్యేందుకు పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.2,800 కోట్లు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.కొత్త ఆయకట్టు సృష్టించేందుకు వీలుగా పెండింగ్ భూసేకరణ, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడా జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, పరిహారం చెల్లింపు, సంబంధించిన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పెండింగ్ భూసేకరణకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ విక్టర్. నీటి పారుదల శాఖ ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బీజేపీ నేతల వ్యాఖ్యల్లో డొల్లతనం

**నీలగిరి వార్త:**

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. రూ.2,400 కోట్లను కేటాయించి, రూ.2,050 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. నిధులను నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఫీజు బకాయిలున్నా పరీక్షల అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కళాశాలలకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై విమర్శలు చేస్తున్న బీజేపీ నేతలు ముందుగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ పథకం ఎక్కడ అమలవుతోందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్ టిఏ వైఫల్యాలపై కేంద్రం సమాధానం చెప్పాలని, విద్యార్థుల జీవితాలతో రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, 12 ఏళ్ల బీజేపీ పాలనలో ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. కరీంనగర్ ఆర్.ఓ.బీ నిర్మాణం ఏడాది గడిచినా పూర్తి కాకపోవడంతో ప్రజలు, అంబులెన్స్‌లు ఇబ్బందులు పడుతున్నాయని, వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రెహమత్ హుస్సేన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి

**కరీంనగర్ ఆగస్టు 21(ప్రజా క్రాంతి)**



అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి నాగ విగ్నేష్ జాతీయస్థాయి రాకెట్‌బాల్ పోటీలకు అర్హత సాధించాడు. ఇటీవల ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన అంతర్‌జిల్లా పోటీల్లో ప్రతిభ కనబరిచి, తమిళనాడులో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాణిస్తే ఉన్నతస్థాయిలో అవకాశాలతో పాటు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు. రాకెట్‌బాల్ వేగవంతమైన ఇండోర్ క్రీడగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందని పేర్కొన్నారు. విద్యార్థులను వివిధ క్రీడా పోటీలకు ప్రోత్సహిస్తూ అవసరమైన వనరులు కల్పిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా డీపీఆర్వోగా తిరుమల బాధ్యతలు స్వీకరణ

**నీలగిరి వార్త:**

పెద్దపల్లి జిల్లా జిల్లా పౌర సంబంధాల అధికారిగా తిరుమలను ప్రత్యేక కమిషనర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి కోయ శ్రీ హర్ష ని మర్యాద పూర్వకంగా కలసిన తిరుమల శుక్రవారం పెద్దపల్లి జిల్లా డీపీఆ ర్వోగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారుల తో సమావే శమై శాఖకు సంబంధించిన కార్యక్రమా లు, మీడియా సమన్వ యం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసు కున్నారు.



## 24 న తహసిల్ కార్యాలయం ప్రారంభోత్సవం

నీలగిరి వార్త ప్రతినిది

. కమాన్ పూర్ మండల ప్రజల కలల సాకారం 24న తీరనుంది. ఈనెల 24న 75 లక్షల వ్యయంతో నిర్మించిన కమాన్ పూర్ నూతన తహసిల్దార్ కార్యాలయం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నారు. దీంతోపాటు శ్రీ ఆది వరహస్వామి కి వెళ్లే 90 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన రహదారికి సైతం ప్రారంభోత్సవం చేయనున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు ఈనెల 23న హైదరాబాద్ కు చేరుకొని 24న ఈ ప్రారంభోత్సవాలతో పాటు మండల కేంద్రంలోని ఈ ఆదివారహస్వామి జయంతి ఉత్సవాల్లో పాల్గొననున్నారు. ఇప్పటికే సంబంధిత కాంట్రాక్టర్లు అధికారులు ఏర్పాటు పనుల్లో నిమగ్నమయ్యారు. ఎట్టకేలకు మండల వ్యవస్థ ప్రారంభం నుండి తహసిల్ కార్యాలయం లేక అద్య భవనాల్లో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. తహసిల్ కార్యాలయం ప్రారంభోత్సవం అయితే నూతన శోభ సంతరించుకోనుంది.



## నాగర్ కర్నూల్ జిల్లా పెండింగ్ భూసేకరణను వేగవంతం చేయాలి

నీలగిరి వార్త ప్రతినిది

పెండింగ్‌లో ఉన్న భూసేకరణను వేగంగా పూర్తి చేయాలి -- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భూసేకరణ నిధుల విడుదలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపారని వెల్లడి నిధుల కొరతతో భూసేకరణ, పరిహారం చెల్లింపులు నిలిచిపోకుండా చర్యలు అర్హులైన భూ యజమానులు, నిర్వాసిత కుటుంబాలకు సకాలంలో పరిహారం అందించాలి ప్రాజెక్టుల పనులకు భూసేకరణ అడ్డంకిగా మారకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి ప్రతి ప్రాజెక్టు వారీగా పెండింగ్ భూసేకరణ కేసులను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, పునరావాసం, అటవీ అనుమతులపై సమన్వయంతో చర్యలు ప్రాజెక్టుల పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నాగర్‌కర్నూల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ చెన్నయ్య పాలమూరు–రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, అచ్చంపేట ఎత్తిపోతల పథకాలపై కలెక్టర్ ప్రత్యేక సమీక్ష భూయజమానులు, రైతులతో నేరుగా మాట్లాడి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలి కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ రెవెన్యూ, నీటిపారుదల, అటవీ శాఖలు సమన్వయంతో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి భూసేకరణ కారణంగా ప్రాజెక్టుల నిర్మాణ పనులు ప్రభావితం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి నిర్వాసిత కుటుంబాలకు పునరావాస ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి ప్రతి భూసేకరణ కేసు ప్రస్తుత స్థితి, బాధ్యత వహించే అధికారి, తదుపరి చర్యలను స్పష్టంగా నమోదు చేయాలి భూసేకరణ, పరిహారం, పునరావాసం, అటవీ అంశాలపై నిరంతరం పురోగతిని సమీక్షించాలి




## ఆలే నరేంద్ర సేవలు చిరస్మరణీయం

### ఆలే నరేంద్ర జయంతి వేడుకల్లో పాల్గొన్న పద్మశాలి సంఘం

నీలగిరి వార్త ప్రతినిది

ఉద్యమాల్లో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ ఆలే నరేంద్ర చేసిన సేవలు, ప్రజా సమస్యలపై ఆయన సాగించిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పద్మశాలి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, కార్పొరేటర్ వాసాల రమేష్, జిల్లా అధ్యక్షులు మెతుకు సత్యం, పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ అధ్యక్షుడు స్వర్గం మల్లేశం అన్నారు. కరీంనగర్‌లోని పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ హాస్టల్‌లో విద్యార్థుల ఆధ్వర్యంలో ఆలే నరేంద్ర 80వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ హక్కులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆలే నరేంద్ర చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం చివరి వరకు పోరాడిన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఆలే నరేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అల్ల భద్రయ్య, వోడ్నాల రవీందర్, మార్త ప్రకాష్, స్వర్గం నర్సయ్య, వంగర ఆంజనేయులు, రుద్ర పరమ్, మెతుకు వంశీకృష్ణ, జక్కని ప్రభాకర్, వేముల చంద్రశేఖర్, పాము రాజేశం, దేవసాని పాపయ్య, చిలుక నర్సప్పతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.




## చిరస్థాయిగా నిలిచేలా గ్రామాల అభివృద్ధికి కృషి





నీలగిరి వార్త ప్రతినిది

కరీంనగర్ నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, భావితరాలకు ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు అన్నారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ సుద్దాల కమలాకర్ గౌడ్, ఉప సర్పంచ్ కచ్చు రజితతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌రావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై తనకు పూర్తి చిత్తశుద్ధి ఉందన్నారు. సర్పంచులు ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించవచ్చని, “పలకరిస్తే పలుకు తా.. పిలిస్తే గ్రామంలో వాలుతా..” అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి గ్రామాల సమస్యలను తీసుకెళ్లి అవసరమైన నిధులు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల మధ్యే ఉంటానని తెలిపారు.

## 2, 12వ డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





### మేయర్ కొలగాని శ్రీనివాస్

నీలగిరి వార్త ప్రతినిది

నగర అభివృద్ధికి మరింత వేగం పెంచుతూ 2వ, 12వ డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. 2వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, 12వ డివిజన్ విఘ్నేశ్వర కాలనీలో యుఐడిఎఫ్ నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైనేజీ తదితర పనులకు శ్రీకారం చుట్టారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని మేయర్ తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి





నీలగిరి వార్త ప్రతినిది

నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో ప్రధానోపాధ్యాయురాలి హత్య ఘటనను తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రాస్మా) కరీంనగర్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ఉపాధ్యాయుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ‘టీచర్స్ ప్రొటెక్షన్ యాక్ట్’ తీసుకురావాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు ఆధ్వర్యంలో నాయకులు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ. ఉపాధ్యాయులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలల పరిసరాలను .డ్రగ్ ఫ్రీ స్కూల్ జోన్.గా ప్రకటించి, జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని, పాఠశాలల వద్ద పోలీసు పెట్రోలింగ్ పెంచాలని, అత్యవసర పరిస్థితుల్లో పాఠశాలలు సంప్రదించేందుకు ప్రత్యేక ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు .అలాగే ఉపాధ్యాయులు, పాఠశా లలపై సోషల్ మీడియాలో తప్పుడు, పరువు నష్టం కలిగించే ప్రచా రం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు భయంలేకు ండా గౌరవంగా విధులు నిర్వహించే వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో తస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, జిల్లా అధ్యక్షుడు కోరం సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చునూరి సురేందర్, నగర అధ్యక్షుడు రాహుల్ నరేష్, నగర కార్యదర్శి బొమ్మ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బండ శ్రీకాంత్, వా. రాజయ్య, ఈ. బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, గిరిబాబు, మల్లారెడ్డి, కృష్ణవేణి స్కూల్, ఆర్.సి. రెడ్డి, రాజయ్య, వెంకన్న, ప్రసాద్, సుశాంత్, మీఖఓఊస, ఎలిశమ్మ, మరియమ్మ, అంజయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో భారీగా పెరిగిన చక్కెర ధరలు

### ఇథనాల్ ఉత్పత్తితో ధరలకు సంబంధం లేదన్న కేంద్రం ప్రి డయాబిటిస్ కారణం ధల ప్రభావం ఉండదన్న బీహార్ మంత్రి

నీలగిరి వార్త ప్రతినిది

దేశంలో ఇటీవల చక్కెర ధరలు పెరగడంపై కేంద్రం స్పందించింది. ఇథనాల్ ఉత్పత్తి కోసం చక్కెరను మళ్లించడం వల్లే వీటి ధరలు పెరిగాయనడం సరికాదని పేర్కొంది. స్థానికంగా దిగుబడి తగ్గడం, పండగల వేళ డిమాండ్ పెరగడమే ధరల పెరుగుదలకు కారణాలని స్పష్టం చేసింది. ధరల నియంత్రణకు చర్యలు చేపట్టామని.. నిల్వలపై పరిమితులు విధించడంతోపాటు దిగుమతులపైనా సుంకాలు తగ్గించామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశంలో జులై 20న కిలో చక్కెర ధర రూ.48.18గా ఉండగా.. ఆగస్టు 20నాటికి అది రూ.55.70కు పెరిగింది. దీంతో ఇథనాల్ తయారీకి కోసం చక్కెర మళ్లించడం వల్లే ఈ ధరలు పెరిగాయని విపక్షాలు విమర్శలు గుప్పించాయి. పెట్రోల్‌లో కలిపే ఇథనాల్ తయారీ కోసం మళ్లించే చక్కెర వాటా 2022–23లో 12శాతం ఉండగా.. 2025–26లో 9శాతానికి తగ్గిందని కేంద్రం తెలిపింది. అంచనాల కంటే తక్కువ దిగుబడి రావడం, పండగల వేళ డిమాంణామంపై బీహార్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రావణ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈరోజుల్లో ప్రతీ ఒక్కరికీ డయాబెటిస్ ఉందని.. అందువల్ల పంచదార ధర పెరిగినా పెద్ద ప్రభాయాలో వైరల్ అయింది. ఇదెక్కడి లాజిక్ అని.. మంత్రి ప్రకటనపై ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్షమైన ఆర్జేడీ మాత్రం కుమార్‌పై తీవ్రమైన వ్యంగ్యంతో విరుచుకుపడింది. కప్పు టీతో తమ దినచర్యను ప్రారంభించే లేదా బ్రెడ్ లేదా బిస్కెట్‌ను టీలో ముంచుకుని తాగే సామాన్య ప్రజలు, పెరుగుతున్న చక్కెర ధరల వల్ల తీవ్ర ప్రభావానికి గురయ్యారని ఆర్జేడీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎజాజ్ అహ్మద్ తెలిపారు. శ్రావణ్ కుమార్ ఒక మంత్రి అయినందు వల్ల.. ఆయన పెరుగుతున్న చక్కెర ధరను భరించగలరని.. అందుకే చక్కెర ధరలపై సామాన్య ప్రజల ఆందోళనలు ఆయనకు హాస్యాస్పదంగానే అనిపించవచ్చని అహ్మద్ అన్నారు.

# ఇరుముడి ఎమోషనల్ డ్రామా



ఇరుముడి ఎమోషనల్ డ్రామా

రవితేజ హీరోగా 'ఇరుముడి' అనే టైటిల్ ప్రకటించినప్పటి నుంచే ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఇందులోని పాటలు, ట్రైలర్‌లో చూపించిన ఫ్యామిలీ ఎమోషన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. కచ్చితంగా రవితేజకి ఇది కమ్‌బ్యాక్ సినిమా అవుతుందని అందరూ భావించారు. పీలేరు ప్రాంతంలో త్రినాథ్(రవితేజ) ఆటో నడుపుతూ, అరటిపళ్ల వ్యాపారం చేస్తూ కూతురు మణెమ్మ(నక్షత్ర), భార్య కావేరి(ప్రియా భవానీ శంకర్)తో ఆనందంగా జీవిస్తుంటాడు. ఆ ప్రాంతంలో అందరి ఆడపిల్లలని తన కూతురులానే చూస్తుంటాడు. తనకు మద్యం అలవాటు ఉంటుంది. కాకపోతే అయ్యప్ప స్వామి మాలలో ఉన్నప్పుడు మాత్రం మందు జోలికి వెళ్లడు. అదే ప్రాంతంలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అనూహ్యంగా చనిపోతుంది. ఆ మరణం వెనుక ఉన్నది ఎవరు? ఈ చావు త్రినాథ్ కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేసిందనేది మిగతా కథ. తెలుగులో చాలా క్రైమ్ థ్రిల్లర్స్ వచ్చాయి. కాకపోతే కుటుంబ, అయ్యప్ప మాల నేపథ్యంలో ఒక ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'ఇరుముడి' ప్రత్యేకంగా కనిపిస్తుంది. సినిమా కథ ప్రారంభం ఓ స్కూల్లో టీచర్ సస్పెండ్ అవడంతో మొదలవుతుంది. ఆ తర్వాత కుటుంబం, మణెమ్మతో ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ను ఎస్టాబ్లిష్ చేయడానికి కొంత సమయం పడుతుంది. ఎప్పుడైతే పదో తరగతి చదువుతున్న ఓ అమ్మాయి అనూహ్యంగా చనిపోతుందో, అక్కడి నుంచి కథలో ఉత్కంఠ పెరుగుతుంది. అది విరామానికి వచ్చేసరికి ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి, ఎమోషన్ కలిగిస్తుంది. ఈ కథను దర్శకుడు హ్యాండిల్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. కథలో మంచి ట్విస్టులు రాసుకున్నారు. ఒక హార్ట్ టచింగ్ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా కథను దర్శకుడు శివ నిర్వాణ నడిపించారు. అదే సమయంలో ఒక బలమైన సందేశం కూడా ఇచ్చారు. ఆ సందేశం కచ్చితంగా గుర్తుపెట్టుకుని పాటించదగ్గదిగా ఉంటుంది. రవితేజ తన మాస్ ఇమేజ్‌ను పక్కన పెట్టి పూర్తిగా ఎమోషనల్ క్యారెక్టర్‌లో నటించారు. త్రినాథ్ పాత్రలో ఆయన పెర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఒకవైపు ఎమోషనల్ తండ్రిగా, మరోవైపు మద్యానికి బానిసైన వ్యక్తిగా, అయ్యప్ప మాల వేసుకున్న భక్తుడిగా, చివర్లో ఒక తండ్రిగా.. తన పాత్రలో చాలా వేరియేషన్స్ ఉన్నాయి. ఆ వేరియేషన్స్ అన్నింటినీ రవితేజ చాలా పరిణతితో కనబరిచారు. అలాగే మణెమ్మ పాత్రలో చేసిన బేబీ నక్షత్ర పాత్ర కూడా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. రవితేజ భార్య పాత్రలో కనిపించిన ప్రియా భవానీ శంకర్ పోషించిన కావేరి పాత్ర కూడా చాలా హుందాగా ఉంటుంది. ఆ పాత్ర ఈ సినిమాకు కావాల్సిన ఎమోషన్‌ను యాడ్ చేసింది. గురుస్వామి పాత్రలో చేసిన సాయికుమార్ పాత్ర ఆయనకు చాలా కొత్తగా, అదే సమయంలో ప్రభావవంతంగా ఉంటుంది. సెకండ్ హాఫ్‌లో ఆ పాత్రకు దర్శకుడు రాసుకున్న ఒక మలుపు కూడా కథకు బలాన్ని చేకూర్చింది. అలాగే అజయ్ ఘోష్ పాత్ర కూడా కావాల్సిన క్యూరియాసిటీని పెంచింది. మిగతా నటీనటులు పరిధి మేరకు కనిపించారు. సీలేరు ప్రాంతంలో తీసిన చిత్రమిది. అన్ని ఒరిజినల్ లొకేషన్స్ కావడంతో కథ నిజంగా జరుగుతున్నట్టుగా అనుభూతిని కలిగించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా ఉన్నాయి.

# వందకోట్ల క్లబ్బులోకి డిసి మూవీ



టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు.

శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠ భరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

# నటి షావుకారు జానకి మృతి




తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె మృతి చెందారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళులు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు. టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. విజయవారి 'షావుకారు' సినిమాతో 1950లో జానకి సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 380 చిత్రాలలో నటించారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు.భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.

# హాయ్ చిత్రం ట్రైలర్ విడుదల



లేడీ సూపర్ స్టార్ నయనతార, టాలెంటెడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ డ్రామా మూవీ 'హాయ్'. ప్రముఖ గీత రచయిత విష్ణు ఎడవన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్‌ను వదిలింది.ఈ ట్రైలర్ ఫుల్ లవ్, ఫన్ మరియు ఎమోషన్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ వివాహాల కోసం ప్రయత్నించి విఫలమయ్యే సామాన్యుడిగా కవిన్ ఇందులో కనిపించగా, ఆయనకు దేవసేన పాత్రలో నటిస్తున్న నయనతార ఎదురుకావడం జరుగుతుంది. సంప్రదాయాలకు భిన్నంగా ఉండే ఒక స్వతంత్ర భావాలున్న మహిళగా నయనతార లుక్ చాలా ఆకర్షణీయంగా ఉంది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో వీరిద్దరికీ పెళ్లి జరగడం, ఆ తర్వాత వారి మధ్య జరిగే మనస్పర్థలు, భావోద్వేగాలు ఈ సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కవిన్, నయనతార ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా ఉండి సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇక ఈ చిత్రంలో నయనతార, కవిన్‌లతో పాటు కే. భాగ్యరాజ్, ప్రభు, రాధికా శరత్‌కుమార్ వంటి దిగ్గజ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు జెన్ మార్టిన్ సంగీతం అందిస్తుండగా, రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. జి స్టూడియోస్ సౌత్, రౌడీ పిక్చర్స్ మరియు సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి.

## ఆదిత్యరాయ్ మూవీలో
# భాగ్యశ్రీ భోర్సే



టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్‌తో పాటు నటనతోనూ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు ఆమె తలుపు తట్టాయి.దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'కాంత' లోనూ భాగ్యశ్రీ నటించింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి స్పందన లభించింది. అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' చిత్రంలోనూ భాగ్యశ్రీ హీరోయిన్‌గా కనిపించింది. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ సరసన కమల్ హాసన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'సేయోన్' సినిమాలో నటిస్తోంది.

# హిందూ-ముస్లిం మైండ్‌సెట్ వీడండి.. షర్మిలా టాగూర్ వ్యాఖ్యలపై కంగనా రనౌత్ మండిపాటు





వందేమాతరం అంశంపై బాలీవుడ్ సీనియర్ నటి షర్మిలా టాగూర్ చేసిన వ్యాఖ్యలపై బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ తీవ్రంగా స్పందించారు. 'వందేమాతరం' గేయాన్ని కేవలం మొదటి రెండు చరణాలకే పరిమితం చేయాలనే షర్మిలా టాగూర్ సూచనను ఆమె తప్పుపట్టారు. ఈ సందర్భంగా హిందూ-ముస్లిం మైండ్‌సెట్ నుంచి ప్రతి ఒక్కరూ బయటకు రావాలని కంగనా హితవు పలికారు. కళను, సాహిత్యాన్ని మతపరమైన కోణంలో మాత్రమే చూడటం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు.షర్మిలా టాగూర్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. దేశంలోని వివిధ మతాల ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని.. ఇంతకుముందు కొనసాగించినట్లే వందేమాతరం గేయంలో కేవలం మొదటి రెండు చరణాలను మాత్రమే అధికారికంగా ఉంచాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా పూర్తి గేయాన్ని అందరూ ఆమోదించడం కాస్త కష్టమని ఆమె అభిప్రాయపడ్డారు. భారతదేశంలో ఒక్కడే దేవుడి(ఏకేశ్వరోపాసన)ని గట్టిగా నమ్మే మతస్తులు కోట్లాది మంది ఉన్నారని షర్మిలా టాగూర్ గుర్తుచేశారు.అయితే ఈ వ్యాఖ్యలపై కంగనా రనౌత్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిలాజీ అభిప్రాయాన్ని చెప్పడాన్ని నేను గౌరవిస్తాను. కానీ ఒక కళాకారిణిగా ఆమె ఆలోచనలు ఇంత సంకుచితంగా ఉండటం నాకు షాక్‌కు గురిచేసింది. కవితల్లో లేదా పాటల్లో వచ్చే పదాలు కేవలం రూపకాలు . ఒక కవి లేదా కళాకారుడు ఊహాజనిత పదాలను, సాటిలేని పోలికలను అద్భుత ప్రభావం కోసం ఉపయోగిస్తాడు" అని పేర్కొన్నారు.